**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 సంచిక : 252 శనివారం 23- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

**కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....**

# ఏపీలోని ఈ ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం



**అమరావతి, మే 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ రాష్ట్ర ప్రజలకు బిగ్ అలర్ట్ జారీ చేసింది. రాగల మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందంటూ హెచ్చరించింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. అలాగే.. ఈ ప్రాంతాల్లో 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిల్చోవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

# ఎలాన్ మస్క్‌పై వెయిట్రెస్ వేషంలో చైనా జనరల్ గూఢచర్యం



**మే 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బీజింగ్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్ పర్యటనలో విదేశీ ప్రతినిధులు, టెక్ ఎగ్జిక్యూటివ్‌లపై చైనా గూఢచర్యం జరిపిందనే వార్త కలకలం రేపుతోంది. బీజింగ్‌లో జరిగిన విందులో టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ వెనుక ఒక వెయిట్రెస్ నిలబడింది. అయితే ఆమె హోటల్ సిబ్బంది కాదని, చైనా సైన్యానికి చెందిన అధికారిణి అని స్వతంత్ర బ్లాగర్ జెన్నిఫర్ జంగ్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. బీజింగ్ గూఢచర్యానికి పాల్పడిందని జెంగ్ ఆరోపించడం ఇది మొదటిసారి కూడా కాదు. కెనడాలో ఖలిస్థాన్ టెర్రరిస్ట్ హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో చైనా కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ)కి కీలక పాత్ర ఉందని ఆమె 2023లో ఆరోపించారు. దీని వెనుక 'భారదేశంపై నిందలు వేయడం, ఇండియా-వెస్ట్ మధ్య విభేదాలు సృష్టించడం చైనా ముఖ్యోద్దేశం' అని ఆమె వ్యాఖ్యానించారు.

కాగా, తాజా ఘటనలో ట్రంప్ గౌరవార్థం బీజింగ్‌లో చైనా కమ్యూనిస్టు పార్టీ అధికారిక విందు ఏర్పాటు చేసింది. దీంట్లో మస్క్ వెనుక ఎరుపురంగం డ్రస్‌లో వెయిట్రెస్ నిలబడి ఉంది. ఆమె చైనా మిలటరీ కమాండర్ మేజర్ చెంగ్ చెంగ్ అని, చైనా కమ్యూనిస్ట్ పార్టీ మెంబర్ అని జెంగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. వెయిట్రెస్ వేషంలో ఉన్న చెంగ్ చెంగ్ ఫోటోతో పాటు మిలటరీ యూనిఫాంలో ఉన్న ఫోటోను కూడా జెంగ్ షేర్ చేశారు.

మేజర్ చెంగ్ చెంగ్ ఎలైట్ బెటాలియన్ కమాండర్‌గా ఉన్నారని, చైనా మిలటరీ వేడుకలకు సంబంధించిన ఆపరేషన్ మ్యాన్యువల్స్ రాయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని కూడా జెంగ్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. 'చెంగ్ చెంగ్ ఎరుపు రంగ డ్రస్ వెనుక ఒక తుపాకీ లేదా ఏదైనా నిఘా పరికరం ఉండొచ్చు' అని అనుమానం కూడా ఆమె వ్యక్తం చేశారు. అయితే జెంగ్ ఆరోపణల్లో నిజం ఏమిటనే దానిపై చైనా ప్రభుత్వం ఇంతవరకూ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## సైదా కి నివాళులర్పించిన అర్తిమల్ల రమేష్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కళ్ళలో పెట్టుకొని చూసుకునే నాయకుడు, కార్యకర్తలకు కష్టమొస్తే ముందుండే నాయకుడు అర్తిమల్ల రమేష్. శుక్రవారం పెదకూరపాడు గ్రామంలో మైనార్టీ నాయకులు దుక్కి సైదా అనారోగ్యంతో మరణించడంతో పెద్దకూరపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు అర్తిమల్ల మల్ల రమేష్ సైదా భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని ఆ కుటుంబానికి తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రమేష్ తో పాటు పెదకూరపాడు మండల నీటి సంఘాల అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, మైనారిటీ నాయకులు మల్లాట్ రఫీ, కరిముల్లా తదితరులు ఉన్నారు.

## 87వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 87వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం తాళ్ళచెరువులో నిర్వహించారు. 67 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, సిసి రోడ్లను ప్రారంభించారు. మండలంలో 19 మందికి మంజూరైన 11,59,314 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, సీనియర్ నాయకులు పాటీబండ్ల బాపిరాజు, ఎమ్మార్వో శ్రీనివాసరావు కార్యకర్తలు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వేమూరు నియోజకవర్గం లో మొదటి పిజిఆర్ఎస్ కార్యక్రమం విజయవంతం : అధిక శాతం లో హాజరైన అధికారులు మరియు ప్రజలు

**- జనగణ సర్వే పూర్తి చేయాలి మరియు అర్జీలు రిపీట్ కాకుండా చూడాలి : జెసి భావన వశిష్ట, ఐఏఎస్.**

**- ప్రజలు అందజేసే సమస్యల అర్జీలను అధికారుల చిత్తశుద్ధితో పరిష్కారం చూపాలి : వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు.**

**ది 22 మే 2026. బాపట్ల జిల్లా (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** వేమూరు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి లో స్పెషల్ ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేమూరు నియోజకవర్గం కు సంబంధించి వేమూరు యంపిడిఓ కార్యాలయము నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, ఆర్డీఓ బి.శ్రీదేవి, డిపిఓ మరియు వేమూరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ యల్ ప్రభాకర్ రావు లతో కలసి ఎమ్మెల్యే అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అందజేసే సమస్యల అర్జీలకు అధికారుల చిత్త శుద్ధితో పరిష్కారం చూపాలన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన కలెక్టర్ సదస్సులో నియోజకవర్గ స్థాయిలో నాలుగు వారాలపాటు పిజిఆర్ఎస్ నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందులో బాపట్ల జిల్లాలో మొదటిగా వేమూరి నియోజకవర్గంలో పీజిఆర్ఎస్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు శాసన సభ్యులు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి పిజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసే సమస్యల అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒక విజన్ ప్లాన్ తో నియోజకవర్గ స్థాయి లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి మండలంలో పిజిఆర్ఎస్ నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. కొందరు అధికారులు అర్జీలు పరిష్కరం కాకపోయినా పరిష్కరం అయినట్లు చూపించడం మంచి పద్ధతి కాదని అధికారులకు చూచించారు. శుక్రవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు సంబంధించిన అధికారులు ఈరోజే క్షేత్రస్థాయి కి వెళ్లి పరిశీలించి పరిష్కరం చూపాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను క్షుణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపాలని అర్జీలు మళ్ళీ రిపీట్ కాకుండా నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. జనగణ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని యంపిడిఓ ల ను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల నుండి వచ్చిన అర్జీదారులు



ముందుగా సమస్యల అర్జీల ను ఆన్ లైన్ లో నమోదు చేసుకొనుటకు కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అర్జీదారులకు తాగునీరు ఏర్పాటు తో పాటు గా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించుటకు డస్ట్ బిన్స్ ను పంచాయతీ వర్కు కు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి మల్లిఖార్జున రావు, డి యం ఁ హెచ్ ఓ. డాక్టర్ ఎస్.విజయమ్మ, డి సి హెచ్ ఎస్, డాక్టర్ పద్మావతి, పి డి లు డ్వామా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విజయలక్ష్మి, రాధమాదవి, యల్ డి యం.శివ కృష్ణ, పి డి, ఏ పి యం ఐ పి. బి.వి.రమణ, డి ఎస్ ఓ.ఆర్ నజీర్ బాషా, డియం శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, డి యల్ డి ఓ.పద్మావతి, నియోజకవర్గ పరిధిలోని మండల తహాశీల్దార్లు, యం పి డి ఓ లు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## జలధార జలహారతి కార్యక్రమం లో కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలోని సామాజిక ఫీడర్ కాల్వ మరమ్మత్తులతో ప్రాణం పోసుకున్న పంటభూములు

### జలధార జలహారతిపై ప్రత్యేక కథనం. (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)




**- బీటలు వారిన పొలాలకు జలధార**

**- ఆయకట్టు చివరి భూములకు నీరు**

**- సామాజిక ఫీడర్ కాల్వలో ప్రవాహం**

**- వినియోగంలోకి రానున్న భూములు**

**ది 22 మే 2026. బాపట్ల జిల్లా (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)**

**ఒట్టి పోయిన కాల్వలు, భూములలో** జలధారలు ప్రవహించనున్నాయి. ఎంతోకాలంగా ఆశతో ఎదురు చూస్తున్న రైతుల మోమున ఆనందం వెల్లి విరుస్తుంది. పూడి పోయిన పంట కాల్వలు వినియోగంలోకి రానున్నాయి. రైతుల సంక్షేమమే పరమావధిగా జలధార జలహారతి కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. రైతులకు మేలు జరిగేలా రూపొందించిన ప్రణాళికలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా చర్యలు తీసుకుంటుంది. కాల్వల చివరి భూములకు పుష్కలంగా నీరు అందించనుంది. బీడు భూములు ఇకనుంచి సాగులోకి రానున్నాయి. పంట కాల్వల ద్వారా ఇప్పటివరకు చుక్క నీరు అందని పొలాలకు సమృద్ధిగా నీరు చేరనుంది. నిరుపయోగంగా దర్శనమిస్తున్న ఫీడర్ కాల్వలు జల కళను సంతరించుకోనుంది.

జల ప్రవాహం

జలధార జలహారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంతో సామాజిక ఫీడర్ కాల్వలు వినియోగంలో ఒక రానున్నాయి. పాడైపోయిన ఫీడర్ కాల్వలను రైతు సహకార సంఘాల ద్వారా మరమ్మతులు చేయడానికి ప్రభుత్వమే ముందుకు వచ్చింది. ఎంతో కాలంగా సాగునీరు అందక రైతులు తమ పొలాలను బీడు పెట్టారు. మా భూములకు నీరు ఇవ్వండి అంటూ రైతులు చేసిన విన్నపాలు గత కొన్నేళ్లుగా బుట్టదాఖలయ్యాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించారు. కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలోని సామాజిక ఫీడర్ కాల్వ మరమ్మతు పనులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ప్రకటనతో అన్నదాతలు ముందుకు వచ్చారు. వై లక్ష్మారెడ్డి పొలం నుంచి కప్పలవాగు వరకు కాల్వను పునఃనిర్మించడానికి రైతన్నలు శ్రీకారం చుట్టారు. రైతులే కాకుండా గ్రామస్తులు 55మంది తట్టా బుట్టా చేతబూని, గుణపాలు చెలకపారలతో పనులు ప్రారంభించారు. వర్షం కురిస్తే నీరు ప్రవహించేలా కాల్వను తవ్వుతున్నారు.

సాగుకు ప్రయోజనం

జలధార జలహారతి కార్యక్రమంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కాల్వ పునరుద్ధరణ పనులతో అన్నదాతలు నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. వై లక్ష్మారెడ్డి పొలం నుంచి కప్పలవాగు వరకు 700ల మీటర్ల మేర ఫీడర్ కాల్వ పూడికతీత పనులు మొదలయ్యాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్తులకు చేయూతనందించడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. కొన్నేళ్లుగా మూతపడిన కాల్వ వినియోగంలోకి రానుంది. వర్షాలు కురిస్తే ఈ కాల్వ ద్వారా దిగువ ప్రాంతాలకు సాగునీరు చేరనుంది. 20 ఎకరాలకు పైగా భూములు సాగులోకి రానున్నాయి. ఇప్పటివరకు బీటలు వారిన భూములన్నీ సాగులోకి రానుండగా సిరులు పండనున్నాయి. తద్వారా 12 మంది రైతులకు ప్రయోజనం కలగనుంది. అంత అంతమాత్రమే గాకుండా భూగర్భ జలాలు మరింత పెరిగి పంటల విస్తీర్ణం అధికం కానుంది.

## పాలమూరు-రంగారెడ్డికి నీటి కేటాయింపుల్లేవు

**మే 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలంగాణ అక్రమంగా నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కృష్ణా ట్రైబ్యునల్-1 గానీ, కృష్ణా ట్రైబ్యునల్-2 గానీ దానికి ఎలాంటి నీటి కేటాయింపులూ జరుపలేదని ఆంధ్రప్రదేశ్ స్పష్టంచేసింది. అందుచేత దానిని కొత్త ప్రాజెక్టుగానే పరిగణించాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌ను కోరింది. గురువారం ట్రైబ్యునల్ ఎదుట ఏపీ తరఫు సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపించారు. తెలంగాణ ప్రభుత్వం డీపీఆర్‌లో పేర్కొన్న అంశాలకు ఎలాంటి ఆధారాల్లేవని.. పైగా తన సొంత వైఖరికే విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. మైనర్ ఇరిగేషన్‌లో మిగిలి ఉన్న 45 టీఎంసీలను దీనికి ఉపయోగిస్తామని డీపీఆర్‌లో పేర్కొందని.. మళ్లీ తానే శ్రీశైలంలో మిగులు జలాలపై ఆధారపడి కడుతున్నామని తెలిపిందని.. ఈ వైఖరి పరస్పర విరుద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు నీటి లభ్యత లేనేలేదన్నారు. దీనిపై తెలంగాణ తరఫు సీనియర్ న్యాయవాది రవీందర్‌రావును ట్రైబ్యునల్ స్పష్టత కోరింది. కేటాయింపులు లేనప్పుడు కొత్త ప్రాజెక్టే కదా అని ప్రశ్నించింది. దీనికి రవీందర్‌రావు కూడా అంగీకరించారు. డిండి ఎత్తిపోతలకూ నీటి కేటాయింపులు లేవని గుప్తా తెలిపారు. శాస్త్రీయ అంచనాల్లేకుండా తెలంగాణ డీపీఆర్ తయారుచేసిందన్నారు. కృష్ణా, గోదావరి నదుల నుంచి హైదరాబాద్‌కు ఇప్పటికే 43 టీఎంసీలు నీరందుతోందని.. అయినా హైదరాబాద్ తాగునీటి సరఫరాకు అదనపు కేటాయింపులు కోరుతోందని తెలిపారు. పారిశ్రామిక వినియోగానికి రెండు కృష్ణా ట్రైబ్యునళ్లూ ప్రత్యేక నీటి కేటాయింపులు చేయలేదని.. తమకు కేటాయించిన నీటిని తాగు, ఇతర అవసరాలకు వినియోగించుకునే స్వేచ్ఛను రాష్ట్రాలకు ఇచ్చాయని పేర్కొన్నారు. ట్రైబ్యునల్ విచారణ శుక్రవారం కూడా ఉంది. ఏపీ వాదనలు కొనసాగనున్నాయి.



# ల్యాండ్ రికార్డ్స్ సమస్యలు రీ-సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : రాష్ట్ర డైరెక్టర్ రోణశీకి కుర్మనాధ్

**- రీ-సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
**- సర్వే, సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ రాష్ట్ర డైరెక్టర్ రోణశీకి కుర్మనాధ్**





**ది 22 మే 2026. బాపట్ల జిల్లా (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** కారంచేడు /ఇంకొల్లు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ–సర్వే, గ్రౌండు ట్రూతింగు, ఈ– కేవైసీ ప్రక్రియలను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంటు మరియు ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కారంచెడు, ఇంకొల్లు గ్రామాలలో గ్రౌండు ట్రూతింగు మరియు బాపట్ల మండలం చెరువు గ్రామం లో విలేజ్ సర్వేయర్ లాగిన్ జరుగుతున్న క్షేత్రస్థాయిలో రీ–సర్వే పనులను డైరెక్టర్ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా సర్వే సిబ్బంది చేస్తున్న గ్రౌండు ట్రూతింగు, ఈ–కేవైసీ ప్రక్రియలను దగ్గరుండి గమనించిన డైరెక్టర్, అక్కడ ఉన్న రైతులు, రెవిన్యూ, సర్వే సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న పలు సాంకేతిక, భూ సమస్య లపై సుదీర్ఘంగా సమీక్షించారు. "రీ–సర్వే" ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సాగుతోందని చెప్పడానికి నిదర్శనంగా కారంచేడు, ఇంకొల్లు, బాపట్ల మండలం చెరువు గ్రామాలలో రాష్ట్ర డైరెక్టర్ కూర్మనాధ్ సమక్షంలోనే సిబ్బంది రైతుల భూ కమతాలను సర్వే చేసి డేటాను సేకరించారు. తమ కళ్ళ ముందే తమ సమక్షంలో అధికారులు సర్వే చేస్తుండటం పై స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సర్వే, సెటిల్మెంటు మరియు ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాధ్ మాట్లాడుతూ ప్రజలు, రైతుల సమక్షంలో పనులు చేపట్టి పూర్తి చేస్తేనే అత్యుత్తమ ఫలితాలు వస్తాయి. భూ రికార్డుల ప్రక్షాళన, రైతులకు ఖచ్చితమైన భూహక్కులు కల్పించడమే లక్ష్యంగా రాత్రింబవళ్లు శ్రమిస్తున్న రెవిన్యూ, సర్వే సిబ్బంది సేవలు అభినందనీయం అని అధికారులను కొనియాడారు.

క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ లవన్న, మల్టీ జోన్ –2 అర్జెడి వెంకటేశ్వర రావు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు శేష గిరి రావు, జిల్లా సర్వే ఇన్స్పెక్టర్ అల్టఫ్, కారంచేడు, ఇంకొల్లు తహాశీల్దార్లు నాగరాజు, శ్రీనివాస్ తో పాటు స్థానిక మండల రెవిన్యూ, సర్వే సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# “ఆపరేషన్ క్లీన్ స్వీప్” - పారిశుధ్యం కార్యక్రమం లో స్వయంగా రోడ్లు ఊడ్చిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు!

**ది 22 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్లలో ముమ్మరంగా జరిగిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్” –– పారిశుధ్యం కార్యక్రమం లో స్వయంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని రోడ్లు శుభ్రం చేశారు. పరిశుభ్రమైన బాపట్లే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో నూతనంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమం బాపట్ల పట్టణంలో ఘనంగా ప్రారంభమైంది. పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయం సమీపంలో స్థానిక శాసనసభ్యులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి, మున్సిపాలిటీ ట్రాక్టర్‌లోకి ఎత్తారు. ప్రజాప్రతినిధి అయి ఉండి కూడా స్వయంగా ఆయనే రంగంలోకి దిగి పారిశుధ్య పనులు చేయడంతో స్థానికులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్లు, ఫుట్‌పాత్‌ల విస్తరణ, పారిశుధ్యం విషయంలో చట్టం ఎవరికైనా ఒక్కటేనని ఎమ్మెల్యే ఈ సందర్భంగా నిరూపించారు. ఫుట్‌పాత్‌లపై నడిచే కాలినడక ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఫుట్‌పాత్ స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలను ఎమ్మెల్యే గారు దగ్గరుండి మరీ తొలగింపజేశారు. రోడ్డు మార్జిన్ దాటి, రోడ్డుపైకి వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న తోపుడు బండ్ల వ్యాపారులను వెనక్కి జరిపించారు. అలాగే, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపార పనిముట్లను రోడ్డుపైనే ఉంచిన షాపుల యజమానుల సామాగ్రిని మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్లలో మున్సిపల్ ఆఫీస్‌కు తరలించారు.

“బాపట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడం మన అందరి బాధ్యత. రోడ్లు, ఫుట్‌పాత్‌లు ప్రజలు నడవడానికే కానీ ఆక్రమించుకోవడానికి కాదు. వ్యాపారస్తులు రోడ్డు మార్జిన్ లోపలే తమ వ్యాపారాలు చేసుకోవాలి. ప్రజలకు



ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. ప్రతి ఒక్కరూ ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ కార్యక్రమానికి సహకరించి బాపట్లను స్వచ్ఛ పట్టణంగా మార్చాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# యూపీలో నరసరావుపేట యాత్రికుల బస్సుకు ప్రమాదం.

**తృటిలో తప్పిన భారీ ప్రమాదం.. క్షేమంగా బయటపడ్డ 50 మంది యాత్రికులు**



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి : జి.ఎం.కె. గాంధీ)** ––ఉత్తరప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యాత్రికుల బస్సుకు ప్రమాదం చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి.పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన సుమారు 50 మంది యాత్రికులు ప్రత్యేక టూరిస్టు బస్సులో ఉత్తర భారత పుణ్యక్షేత్రాల దర్శన యాత్రకు వెళ్లారు.ఈ క్రమంలో వారు నైమిశారణ్యం దర్శించుకుని లక్నో, అయోధ్య మీదుగా నేపాల్ వైపు ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో బస్సు ప్రమాదానికి గురైంది. ప్రయాణికుల వివరాల ప్రకారం తెల్లవారుజాము సమయంలో బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు ప్ర క్కకు ఒరిగింది.డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ ప్రమాదం తప్పినట్లు సమాచారం. బస్సు ముందుభాగం స్వల్పంగా దెబ్బతినగా లోపల ఉన్న యాత్రికులు ఒక్కసారిగా భయంతో కేకలు వేశారు.ఈ ఘటనలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు,సహాయక సిబ్బంది వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స అందించారు. ఎవరికి ప్రాణాపాయం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.యాత్రికులలో మహిళలు, వృద్ధులు కూడా ఉండటంతో కొంత సేపు ఆందోళన వాతావరణం నెలకొంది.అనంతరం మరో వాహనం ఏర్పాటు చేసి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలిసింది.ప్రమాదానికి రహదారి పరిస్థితులా, డ్రైవర్ నియంత్రణలో లోపమా అనే కోణంలో స్థానిక అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటన అనంతరం యాత్రికుల కుటుంబ సభ్యులు ఫోన్‌ల ద్వారా వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకుని ఉపశమనం పొందారు. “దేవుడి దయ వల్లే పెద్ద ప్రమాదం తప్పింది” అంటూ యాత్రికులు భావోద్వేగానికి గురయ్యారు.

# పేరలి గ్రామంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏర్పాటుచేసిన అత్యవసర పరిస్థితులలో అవగాహన కార్యక్రమం



**ది 22 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో ఈ రోజు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి విపత్తులు, వరదలు, తుఫానులు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే. శ్రీదేవి పాల్గొని ప్రజలకు సూచనలు చేశారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవ కిరణ్, పంచాయతీ కార్యదర్శి విన్సెంట్ పాల్, గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్ సుధాకర్ పాల్గొన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సహాయక చర్యలు, రక్షణ పద్ధతులను ప్రదర్శిస్తూ ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలకు రానున్న ‘బర్రెలక్క’.. తాడిపత్రిలో మహిళా సదస్సు



**తాడిపత్రి, మే 22 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** తాడిపత్రి మున్సిపల్ మాజీ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీన తెలంగాణకు చెందిన ప్రముఖ సోషల్ మీడియా స్టార్, రాజకీయ నాయకురాలు ‘బర్రెలక్క’ (శిరీష) తాడిపత్రి పట్టణానికి విచ్చేయనున్నారు.

ఈ సందర్భంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేదికపై నుంచి ఆమె మహిళా సమాజానికి ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎలా ముందుకు రావాలి, ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొంటూ ధైర్యంగా ఎలా నిలబడాలనే అంశాలపై ఆమె ప్రత్యేకంగా అవగాహన కల్పించనున్నారు.తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని మహిళలందరూ ఈ అవగాహన సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు

# బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా సమావేశం.

**హక్కుల కొరకు యువత కీలక పాత్ర పోషించాలి– బుదాల.**




**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ ):**పల్నాడు జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుదాల బాబురావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బందర గౌతం కుమార్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రాజు ఆదేశాల మేరకు కీలక నియామకాలు చేపట్టారు.బహుజన ఉద్యమ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొంటూ బహుజన యూత్ ఫోర్స్ జిల్లా కో కన్వీనర్‌గా మట్ట కొయ్య.మరియు బాబును నియమిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా బుదాల బాబురావు మాట్లాడుతూ సమాజ హక్కుల సాధన కోసం యువత ముందుండాలని గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు.సమావేశంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కన్వీనర్లకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మట్టి కొయ్య.మరియదాసు, బందెల. వీరయ్య, బందెల.జాన్సన్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు మరియు బిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ వాతావరణం కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ)**–నరసరావుపేట మండల పరిధిలోని తురకపాలెంలో నిర్మాణంలో ఉన్న ముస్లిం మైనారిటీ పాఠశాల పనులను ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాఠశాల నిర్మాణం పూర్తయితే స్థానిక మైనారిటీ విద్యార్థులకు మంచి విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అలాగే పాఠశాల భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.తరగతి గదులు,తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు,విద్యుత్ వసతులు,ఆటస్థలాలు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

మైనారిటీ విద్యార్థులు ఆధునిక విద్యను అభ్యసించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నగర స్థాయి విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.పాఠశాల నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## రోడ్డు వేశారు... భద్రత మరచారు



**ది 22 మే 2026. బాపట్ల (క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** కర్లపాలెం మండలంలోని నర్రా వారి పాలెం పంచాయితీ లోని మర్రి కట్టవ గ్రామంలో నూతనం గా రహదారి నిర్మించారు. ఈ అబివృద్ది తో ప్రజలు అందరు ఆనందం వ్యక్తం చేశారు. కానీ సైడ్ బర్మ్స్ వేయటం మరచారు. దీనితో అక్కడి ప్రజల్లో ఆనందంతో భయాందోళన కూడా కలుగుతుంది. అసలు ప్రమాదాలకు నిలయంగా మారింది అని అక్కడి వారు ప్రశ్నిస్తున్నారు. దీనికి కారణం సైడ్ బర్మ్స్ లేకపోవటం తో ఎదురు ఎదురుగా వస్తున్న రెండు వాహనాలు ప్రక్కకు జరగాలి అంటే ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో అక్కడి ప్రజలు ఉన్నారు. రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లు ఇలా ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తే అధికారులు ఏమి చేస్తున్నారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణం కి కావాల్సిన భద్రతనియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలి అని ప్రజలు కోరుతున్నారు....

## అనంతబాబు కేసులో ఇద్దరి వాంగ్మూలాలు నమోదు

**మే 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** డ్రైవరు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో రెండో రోజు గురువారం మృతుడి తండ్రి సత్యనారాయణ, తమ్ముడు నవీన్ వాంగ్మూలాలను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత గంధం నమోదు చేశారు. రాజమహేంద్రవరం కోర్టులో చీఫ్ ఎగ్జామినేషన్ అనంతరం క్రాస్ ఎగ్జామినేషన్ కూడా పూర్తయింది. శుక్రవారం సుబ్రహ్మణ్యం స్నేహితులు అరవ మణికంఠ, అరవ ప్రసాద్‌ల వాంగ్మూలాలు నమోదు చేసే అవకాశం ఉంది. సాక్షులను ప్రభావితం చేశారనే అభియోగంతో బెయిల్ రద్దు కావడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అనంతబాబును గురువారం పీటీ వారెంట్‌పై పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. సాక్షులను బెదిరించిన కేసులో అనంతబాబు బెయిల్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. దీనిపై గురువారం నిర్ణయం వెలువడాల్సి ఉండగా న్యాయమూర్తి శుక్రవారానికి వాయిదా వేశారు. అదే కేసులో ఏ5గా ఉన్న న్యాయవాది ముందస్తు బెయిల్ కోసం అభ్యర్థన దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం నిర్ణయం వెలువరిస్తామని కోర్టు పేర్కొంది. కోర్టు బయట స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ, సుబ్రహ్మణ్యం శరీరంపై 31, అంతర్గతంగా 3 చోట్ల తీవ్రమైన గాయాలు ఉన్నాయని, ఎంతో కక్ష ఉంటే గానీ అంత దారుణం చేయరని అన్నారు.


# నరసరావుపేటలో ట్రాఫిక్ కష్టాలు.

## పెరిగిన ట్రాఫిక్ - సరిపోని రోడ్లు.రోడ్ల విస్తరణ చేయాలి -సీపీఐ.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి :జి.ఎం.కె. గాంధీ) –**– నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం సీపీఐ నాయకులు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే అరవింద బాబుకు వినతి పత్రం సమర్పించారు. పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని పట్టణానికి నాలుగు వైపులా ఉన్న ప్రధాన రహదారులను విస్తరించాలని వారు కోరారు.ప్రధాన కూడళ్లు,మార్కెట్ ప్రాంతాలు,బస్టాండ్ పరిసరాల్లో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ నాయకులు వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చోట్ల సిగ్నల్స్,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అదే విధంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు మురికి కాలువలను తక్షణమే శుభ్రపరచి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని కాలనీల్లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పట్టణ పరిధిలో వీధి దీపాల సమస్య కూడా తీవ్రంగా ఉందని రాత్రి వేళల్లో చీకటి కారణంగా మహిళలు,వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దెబ్బతిన్న వీధి దీపాలను వెంటనే మార్చి,నూతన ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సీపీఐ నాయకులు కోరారు.

## ఓడరేవు సముద్ర తీరంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం





**చీరాల మే 22 (క్రైమ్ కౌంటర్)** చీరాల మండలం ఓడరేవు సముద్ర తీరంలో ఈరోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. మృతుడు సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పురుషుడిగా పోలీసులు గుర్తించారు.

మృతదేహానికి ఎడమ చేతి ఉంగరపు వేలికి ఎరుపు రాయి కలిగిన బంగారు ఉంగరం ఉంది. తలపై తెల్లని వెంట్రుకలు, తెల్లని మీసాలు, గడ్డం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పై వివరాలకు అనుగుణంగా ఎవరైనా మృతుడిని గుర్తించినట్లయితే వెంటనే చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

సంప్రదించవలసిన నంబర్లు:

ఎస్ ఐ, చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ -- 9121102144

సి ఐ, చీరాల రూరల్ సర్కిల్ -- 9121102143

## ముగ్గురు సైబర్ కేటుగాళ్లు అరెస్ట్ 10 లక్షల రూపాయలు రికవరీ

**చీరాల మే 22 ( క్రైమ్ కౌంటర్) :** చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేటలో మోహన్ రావు అనే వ్యక్తిని మనీ లాండరింగ్ కేసులో ఉన్నావని పోలీసుల పేరుతో బెదిరించి 26 లక్షల 50 వేల రూపాయలను దండుకున్న ముగ్గురు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి మహమ్మద్ మోహిన్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు. వారి వద్ద నుండి పది లక్షల రూపాయలు రికవరీ చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముగ్గురు నిందితులను విశాఖపట్నంలో పట్టుకున్నామని వివరించారు. వీరి నెట్వర్క్ లోని మిగిలిన ముద్దాయిల కోసం గాలిస్తున్నామని చెప్పారు డిజిటల్ అరెస్ట్ అనేది లేనేలేదని ప్రజలు ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా పోలీసులు ను ఆశ్రయించాలని డీఎస్పీ తెలిపారు త్వరితగతిన సైబర్న రకాలను పట్టుకున్న సీఐ శశికుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు తదితర పోలీసు బృందాన్ని ఆయన అభినందించి రివార్డులు అందజేశారు.




## మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రలు చేశారు: మంత్రి లోకేశ్..



**మే 22 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుత నటుడని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సినిమాల్లో నటిస్తే జగన్‌కు కచ్చితంగా ఆస్కార్ అవార్డ్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారని.. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారంటూ మంత్రి ఆరోపించారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారని.. సొంత బాబాయిని లేపేసి నెపం టీడీపీపై నెట్టారని మండిపడ్డారు.వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి పోటు అంటూ ఆరోపణలు గుప్పించారు. గతంలో జగన్ కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశామని.. మొన్న కడపలోనూ అలాంటి కుట్రే జరిగిందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని.. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరని.. మీ నాయకుడిని, వారి తండ్రినీ చూశామని వైసీపీ కార్యకర్తలకు చురకలు అంటించారు.రప్పా, రప్పాకు ఎండ్ కార్డ్ వేసే బాధ్యత తనదంటూ మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు. రెడ్ బుక్ అంటేనే భయపడుతున్నారని.. చివరకు ఎర్ర కారు చూసినా బెదిరిపోతున్నారని వైసీపీ నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ రెడ్డి వారంలో ఒక రోజు మాత్రమే ఏపీలో ఉంటున్నారని.. మూడు రోజులు బెంగళూరులో, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారని లోకేశ్ తెలిపారు. జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) వ్యాధి ఉందని.. వైసీపీ కుట్రలపై అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను
క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.
ప్రకాశం


APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 172 శనివారం 23- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను
క్రైం కౌంటర్
తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.
సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349




ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....

## ఎండలు మండిపోతుండడంతో భారీగా వినియోగం

**క్రైం కౌంటర్ న్యూస్,మే 22:**జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. రాత్రి ఏడు గంటలైనా వడగాడ్పులు తగ్గడం లేదు. అత్యవసర పనులు ఉంటే తప్ప జనాలు బయటకు రావడం లేదు. రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇళ్లలో కూడా ఫ్యాన్ల నుంచి కూడా వేడిగాలులు వస్తున్నాయి. ఏసీ ఉన్నవారు బిల్లు గురించి భయపడకుండా ఉదయం 11 గంటలకే ఆన్ చేస్తున్నారు. ఏసీలను 24 డిగ్రీల వద్ద ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నా ఆ కూలింగ్ సరిపోక చాలామంది 16 నుంచి 18 డిగ్రీల వద్ద పెట్టుకొని ఉపశమనం పొందుతున్నారు. ఇక వాణిజ్య సంస్థల విషయానికి వస్తే షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్లలో సందర్శకులు, కొనుగోలుదారులు, ప్రేక్షకుల సంఖ్య తక్కువగా ఉన్నా సరే ఏసీలు నిరంతరం ఉపయోగించాల్సి వస్తోంది. ఇంట్లో ఏసీ సదుపాయం లేని కొందరు ఏ థియేటర్‌లో ఏసీ బాగుంటుందో చూసుకొని అక్కడకు వెళుతున్నారు. మ్యాట్నీ షోలకు ఈ తరహా ప్రేక్షకులు ఎక్కువగా వస్తున్నారు.

భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

గత ఏడాది (2025) మే నెలలో విశాఖపట్నం సర్కిల్ (జిల్లా)లో విద్యుత్ డిమాండ్ సగటున 750 మెగావాట్లు. అత్యధికంగా 13వ తేదీన 889 మెగావాట్లు దాటింది. ఆ రోజున వినియోగదారులు 17.41 మిలియన్ యూనిట్ల విద్యుత్ వాడారు. 10వ తేదీన డిమాండ్ 888 మెగావాట్లు నమోదైంది. ఆ రోజు 17.25 మిలియన్ యూనిట్లు ఉపయోగించారు. 4వ తేదీన అత్యల్పంగా 619 మెగావాట్లే డిమాండ్ ఉంది. ఆ రోజు 12.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగించారు.

ఈ ఏడాది మే నెలను గమనిస్తే విద్యుత్ డిమాండ్ వేయి మెగావాట్లు దాటిపోయింది. ఈ నెలలో గత 21 రోజుల్లో ఆరుసార్లు వేయి మెగావాట్లు దాటి డిమాండ్ నమోదైంది. ఇంకో పది రోజులు 900 మెగావాట్లు దాటింది. ఇంకో నాలుగు రోజులు 890 మెగావాట్లు దాటింది. అంటే గత ఏడాది కంటే సగటు డిమాండ్ 150 మెగావాట్లు ఎక్కువైంది. గణాంకాల ప్రకారం చూసుకుంటే వేయి మెగావాట్ల విద్యుత్ వినియోగించే నగరాల్లో విశాఖపట్నం కూడా చేరింది.

ఉష్ణోగ్రతలు...వినియోగం ఎలా ఉందంటే...

విశాఖపట్నంలో ఉష్ణోగ్రతలు దారుణంగా పెరిగిపోయాయి. జిల్లాలో గురువారం అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. ములగాడలో అత్యధికంగా 45.2 డిగ్రీలు, విశాఖ రూరల్‌లో 44.6, మహారాణిపేట, పద్మనాభం, సీతమ్మధార, పెదగంట్యాడల్లో 44.1 డిగ్రీలు నమోదైంది. పెందుర్తిలో 41, గోపాలపట్నంలో 40.5, ఆనందపురంలో 40.3 డిగ్రీలు నమోదైంది.

# చల్లబడిన వాతావరణం

**క్రైం కౌంటర్ న్యూస్,మే 22:**రెండు, మూడు రోజుల నుంచి తీవ్రమైన ఎండలు, వడగాడ్పులు, ఉక్కపోతతో అల్లాడిపోయిన నగరవాసులకు ఉపశమనం కలిగించేలా భారీవర్షం కురిసింది. వర్షం కంటే ముందు గాలులు వీచాయి. ఉదయం నుంచి మేఘాలు ఆవరించినా ఉక్కపోత కొనసాగింది. అయితే రాత్రి ఏడు గంటల ప్రాంతంలో విజయనగరం వైపు నుంచి జిల్లాలోకి భారీ మేఘాలు విస్తరించాయి. వాతావరణ అనిశ్చితి ప్రభావంతో వ్యాపించిన మేఘాల ప్రభావంతో మొదట కళ్లు బైర్లు కమ్మేలా మెరుపులు వచ్చాయి. భారీగా పిడుగులు పడ్డాయి. గంటకు 50 నుంచి 60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచాయి. ఆ తరువాత వర్షం మొదలైంది. దాంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గాలుల తీవ్రతను గుర్తించిన ఈపీడీసీఎల్ ముందుజాగ్రత్తగా విద్యుత్ సరఫరా నిలిపివేసింది. వర్షం...పైగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో పలువురు వాహన చోదకులు బస్టాప్‌ల వద్ద ఉండిపోయారు. పెందుర్తి సమీపాన కొత్తపాలెంలో 26.25, షీలానగర్‌లో 25.5, సింహాచలంలో 20, పెందుర్తి మండలం సత్తివానిపాలెంలో 15.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. వాతావరణ అనిశ్చితితో వర్షం కురిసిందని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి ఒకరు తెలిపారు. నగరంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో తాత్కాలికంగా వాతావరణం చల్లబడిందన్నారు.

పెదగదిలి జంక్షన్‌లో కూలిన ఆర్చి

పెదగదిలిలో దుర్గ ఎర్నిమాంబ ఉత్సవం కోసం కర్రలతో ఏర్పాటుచేసిన ఆర్చి శుక్రవారం రాత్రి వీచిన భారీ గాలులకు పడిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. అమ్మవారి ఉత్సవం రెండేళ్లకు ఒకసారి చేస్తారు. ఘనంగా ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో ఆర్చి కూలిపోయింది. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మధ్యలో మేఘాలు ఆవరించినా నగరం, పరిసర ప్రాంతాల్లో వేడి వాతావరణం కొనసాగింది. అయితే గురువారంతో పోల్చితే గాడ్పుల తీవ్రత స్వల్పంగా తగ్గింది. ఉక్కపోత మాత్రం పెరిగింది. పద్మనాభం, విశాఖ రూరల్, ములగాడ మండలాల్లో వడగాడ్పులు వీచినట్టు విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. అత్యధికంగా విశాఖ రూరల్‌లో 42.1, ములగాడలో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు, నాలుగు రోజుల వరకు వడగాడ్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

కేజీహెచ్ సహా ఐదు ఆస్పత్రుల్లో వార్డులు ఏర్పాటు

వడదెబ్బకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. కేజీహెచ్‌తోపాటు వైద్య విధాన పరిషత్ పరిధిలోని నాలుగు ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా హీట్ స్ట్రోక్ వార్డులను ఏర్పాటుచేశారు. కేజీహెచ్‌లో 13 పడకలతో రెండుచోట్ల వార్డులను ఏర్పాటుచేశారు. అలాగే, అగనంపూడి ఏరియా ఆస్పత్రిలో నాలుగు, గోపాలపట్నం, భీమిలి, పెందుర్తి ఆస్పత్రుల్లో రెండేసి పడకలతో కూడిన ఏసీ వార్డులను సిద్ధం చేసినట్టు జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ నరేంద్రసింగ్ తెలిపారు. వడదెబ్బ తగిలినట్టు లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు.

వడదెబ్బ లక్షణాలు

వడదెబ్బకు గురైన వారిలో శరీర ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది. తల తిరగడం, మైకం కమ్మినట్టు అనిపించడం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు, చర్మం ఎండిపోయినట్టు మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, బలహీనత, అలసట, ఒక్కోసారి స్పృహ కోల్పోవడం, శ్వాసలో ఇబ్బంది వంటి ఇబ్బందులు ఉంటాయి. ఇటువంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లాలి. చల్లని నీళ్లు గానీ ఓఆర్ఎస్ గానీ ఇవ్వాలి. తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి. గాలి తగిలే ప్రాంతంలో ఉంచాలి.

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ రాధాకృష్ణ, కేజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి ఎండల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రాధాకృష్ణ సూచించారు. వీలైనంత వరకు ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఇంటికే పరిమితం కావాలని, ఎక్కువగా లిక్విడ్ ఆహారాన్ని తీసుకోవాలన్నారు. శరీరం వేడిగా మారినా, ఊపిరి సలపనట్టు అనిపించినా అప్రమత్తం కావాలని సూచించారు. వైద్యుల వద్దకు వెళ్లాలన్నారు.

# నేలకొరిగిన ధ్వజస్తంభం..!!



క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా.... బేస్తవారిపేట మండలం గలిజేరగుల్ల గ్రామంలోని శ్రీ పట్టాభి రామస్వామి ఆలయ ధ్వజస్తంభం గురువారం రాత్రి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా కూలిపోయింది. ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన ఈ ఘటన గ్రామస్తులను ఆందోళనకు గురిచేసింది. ఇటీవలనే ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం కూలినప్పుడు అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.....

## మండ్ల జయలక్ష్మమ్మ మృతికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా




క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....మార్కాపురం పట్టణంలోని జవహార్ నగర్ కాలనీ నందు ఆర్టీసీ మోహన్ , మాతృమూర్తి మండ్ల జయలక్ష్మమ్మ(90) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , మండ్ల జయలక్ష్మమ్మ , పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు...



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... బేస్తవారిపేట మండలం మోక్షగుండంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిని దాటుతున్న గొర్రెల గుంపుపైకి ఓ ప్రైవేట్ బస్సు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంతో రైతు దాదాపు రూ. 2 లక్షల మేర ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయాడు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.....

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరుటౌన్ ,పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ వాటర్ ట్యాంకు వద్ద సుమారు 55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిమృతిచెందారు.స్థానికులు గుర్తించి టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు గాసంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శవాగారమునకు తరలించారు. అక్కడి చుట్టుపక్కల వారిని విచారించిన దాని మేరకు సదరు వ్యక్తి వడదెబ్బ తగలడం వలన మృతి చెందిఉండవచ్చునని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సదరు గుర్తుతెలియని వ్యక్తి టౌన్ యస్.ఐ సెల్ నం.9121102203 కుఫోన్ చేసి తెలియ జేయాలని కోరారు.



# వేసవిలో కార్మికులు అప్రమత్తం.. మేకల భూపాల్ (కనిగిరి లేబర్ ఆఫీసర్)



పామూరు, మే 22, క్రైం కౌంటర్ వేసవికాలంలో కార్మికులు అప్రమత్తంగా ఉండి, వేసవి విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికలకు అనుగుణంగా యాజమాన్యాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కనిగిరి లేబర్ ఆఫీసర్ మేకల భూపాల్ అన్నారు. శుక్రవారంకార్మిక శాఖ కమీషనర్, విజయవాడ మరియు జిల్లా జాయింటు



కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారం కనిగిరి మరియు పామూరు పట్టణములలో వివిధ ప్రాంతాలలో నిర్మాణములలో ఉన్న సంస్థలను మరియు ఇటుక బట్టీలను సందర్శించి అందులో ఉన్న కార్మికులకు వడదెబ్బ తగలకుండా వివిధ రకముల సూచనలు / తగు జాగ్రత్తలు వారు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యాలు కార్మికుల పని ప్రదేశాలలో చల్లని నీరు, నీడ, వసతి కల్పించాలని మరియు వారికీ పని ప్రదేశాలలో మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఐవి ఫ్లుఇడ్స్, అత్యవసర మందులు మరియు ప్రెగ్నెంట్ లేడీస్ మరియు ఎక్కువ వయసు కలిగిన కార్మికుల కోరకు అధిక జాగ్రత్తలు పాటించాలని మరియు అత్యవసర వైద్య సహాయం అందేలా చూసుకోవాలని సూచించారు.. వేడి హెచ్చరిక రోజులలో బహిరంగ కార్మికుల పని వేళలను ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 03.00 గంటల మధ్య సమయములో కార్మికులు పని చేయకుండా మార్పులు చేయాలని మరియు డీ హైడ్రేషన్ నివారణ మార్గాలపై కార్మికులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్మికులకు ప్రతి గంట పని తరువాత 5 నిమిషాలు విశ్రాంతి ఇవ్వాలని తెలిపినారు. శ్రమతో కూడిన మరియు బహిరంగ పనులను రోజులో చల్లని సమయాలకు అంటే ఉదయం మరియు సాయంత్రం వేళలకు మార్పులు చేయాలని తెలిపినారు.మరియు భవన నిర్మాణ కార్మికులు అందరు భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక చట్టము క్రింద గుర్తింపు కార్డులు పొందాలని మరియు కార్డులు కలిగిన వారు అందరు రెన్యువల్ చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి యం. భూపాల్ తెలియచేసినారు.

# ఊరటనిచ్చిన వాన

క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,పట్టణంలో గత కొన్ని రోజులుగా భగభగమండే ఎండలు, తీవ్రమైన ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పెద్ద ఉపశమనం కలిగించింది. శుక్రవారం హఠాత్తుగా వాతావరణం మారిపోయి పట్టణంలో వర్షం కురవసాగింది. దీంతో వేడి గాలుల నుంచి ప్రజలకు తాత్కాలికంగా ఊరట లభించింది.అయితే, ఈ అకాల వర్షం కారణంగా రాబోయే రోజుల్లో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వర్షం తగ్గిన తర్వాత భూమి నుంచి వచ్చే ఆవిరుల వల్ల ఉక్కపోత, ఎండల తీవ్రత ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## 30వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

పామూరు, మే 22, క్రైం కౌంటర్ ఈనెల 30వ తేదీ పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ప్రత్యేక అధికారి ఎల్ బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.


## గంజాయి స్మగ్లర్‌పై 'పిట్ ఎన్డీపీఎస్' అస్త్రం

క్రైం కౌంటర్ న్యూస్,మే 22:ఇచ్ఛాపురం కేంద్రంగా గంజాయి దందా సాగిస్తున్న ఓ కరుడుగట్టిన స్మగ్లర్ ఆటను పోలీసులు కట్టిం చారు. పొరుగు రాష్ట్రం నుంచి గంజాయి తీసు కొచ్చి జిల్లాలో విక్రయిస్తున్న మోస్ట్‌వాంటెడ్ డ్రగ్ అఫెండర్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మో పింది. పదే పదే గంజాయి రవాణా చేస్తూ పట్టుబడు తున్న ఇచ్ఛాపురం పట్టణం పురు షోత్తపురం చిన్నవీధికి చెందిన రొయ్యి త్రినాథం (23)ను ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్-1988 చట్టం (పిట్ ఎన్డీపీఎస్) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం జీవోఆర్టీ నెంబర్ 833 విడుదల చేశారు. వివరాలిలా ఉన్నాయి.. రొయ్యి త్రినా?థం అంతర్రాష్ట గంజాయి స్మగ్లింగ్ ముఠాతో సంబంధాలు కలిగి ఉన్నాడు. ప్రధా నంగా ఒడిశాలోని చంద్రగిరి ప్రాంతానికి చెంది న మాన్యువల్ బీరా తదితరుల నుంచి భారీగా గంజాయిని కొనుగోలు ఇచ్ఛాపురం తీసుకు వచ్చి జాతీయ రహదారిపై లారీ డ్రైవ ర్లకు, యువ తకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసు కుంటున్నాడు. ఎలాంటి అనుమతులు లేకుండా గంజాయి కొనుగోలు, నిల్వ, విక్రయాలు చేప ట్టడం నిత్యకృత్యంగా మారింది.

గతంలో నమోదైన కేసులివే..

త్రినాథంపై ఇప్పటికే ఇచ్ఛాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు ఎన్డీపీఎస్ కేసులు నమో దయ్యాయి. 2022 నవంబరులో సుమారు 33 కిలోల గంజాయితో పట్టుబడి ఏ-2గా ఉన్నాడు. ఒడిశాకు చెందిన కొందరు వ్యక్తుల నుంచి గంజాయి కొని తమిళనాడు వ్యాపారికి అమ్ము తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకు న్నారు. 2023 జూలైలో పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో 31.960 కిలోల గంజాయితో పట్టుబడిన కేసులో ఏ-5గా ఉన్నాడు. ఈ రెండు కేసుల్లోనూ ఫోరెన్సిక్ ల్యాబ్ నివే దికలు త్రినా?థం వద్ద దొరికింది గంజాయేనని నిర్ధారిం చాయి. ప్రస్తుతం ఈ రెండు కేసుల్లోనూ చార్జి షీట్లు దాఖలు కాగా కోర్టులో విచారణ దశలో ఉన్నా యి. ఇదిలా ఉండగా సదరు నిందితుడిపై తరచూ కేసులు నమోదై అరెస్ట్ అవుతున్నా బెయిల్‌పై బయటకు వస్తున్నాడు. అయినా అతని తీరు మారకపోవడం, చట్టం అంటే ఏమాత్రం భయం లేకుండా వ్యవహ రిస్తుండ డంతో అతని కార్యకలాపాలపై ఎస్పీ ప్రత్యేక నిఘా పెట్టారు. ఇతడు సరఫరా చేస్తున్న గంజా యి వల్ల యువత ఆరోగ్యం దెబ్బతింటోం దని, సమాజానికి ముప్పుగా మారాడని పోలీసుల నివేదిక మేరకు అతడిని పక్కా 'డ్రగ్ అఫెం డర్'గా పరిగణిస్తూ ఎస్పీ ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపారు.

## ఎల్లమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో.. మన్నం రమణయ్య (కంబాలదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షుడు)




పామూరు, మే 22, క్రైం కౌంటర్ పామూరు మండలం రేణిమడుగు గ్రామంలో గద్దె వారి కమ్మ వారి దేవర రేణుకా ఎల్లమ్మ తల్లీ పొంగల్లు, మేకపోతులు బలి పూజా కార్యక్రమం లో కంబాలదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షుడు మన్నం రమణయ్య పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదానం కార్యక్రమం లో మోపాడు చెరువు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య ,మాజీ సింగిల్ విండో ప్రేసిడెంట్ గద్దె గంగయ్య చౌదరి, ఏలూరి మల్లికార్జున, కలవళ్ళ గద్దె బ్రేహ్మయ్య, కమ్మ బాలకృష్ణ , భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న... ఎస్ ఐ కట్టా అనూక్

పామూరు, మే 22, క్రైం కౌంటర్ పామూరు మండలంలోని అయ్యన్నకోట గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన, మహిళల భద్రతపై, సైబర్ నేరాల పట్ల పాముురు పట్టణ ఎస్ ఐ కట్టా అనూక్ అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, హెల్మెట్ ను తప్పకుండా వాడాలని, గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తుంటే మాకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# “డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి ఆశయం పేదలకు వరం “







**పామూరు, మే 22, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని మల్లికార్జున్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి ఆశయాలు పేదలకు వరం అని మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గం గ్రామ ప్రజలు అంటున్నారు. అందుకు కారణం ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు గుర్రైన, మాట తప్పని మడ మతిప్పని సేవకుడిగా గత 22 శని వారాలుగా అన్నదాన నిర్వహించటం, కనిగిరి నియోజకవర్గం లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించటం ఇందుకు నిదర్శనం. వీరికి రవణమ్మ మెమోరియల్ మరియు యువసముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి మాధవరెడ్డి ఆశీస్సులు, మల్లికార్జున్ రెడ్డి యూత్ ఫోర్సు సహకారం తో ముందుకు సాగి పేద ప్రజలకు విశేష సేవలను అందిస్తున్నారు. అందులో భాగంగా నేడు పామూరు పట్టణంలో ఉచిత అన్నదానం, 24వ తేదీన వెలిగండ్ల మండలం పందవ నాగులవరం లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలు డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి కోరారు.



## టిడిపి నాయకులకు పరామర్శ ఎమ్మెల్యే ఇంటూరి

**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి**,గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్, అనారోగ్యం కారణంగా నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామ టిడిపి నాయకులు ఎందేటి వెంకటేశ్వర్లు, ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దవిశ్రాంతితీసుకుంటున్నారు. ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు వారిద్దరి దగ్గరకు వెళ్లిపరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాలంకి ప్రసాద్ ఆరోగ్యం గురించి డాక్టర్లతో మాట్లాడారు.ఆయనవెంట పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, పారా బుచ్చయ్య, అడపా రంగయ్య, రాజవరపు మాలకొండయ్య, ఎందేటి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి!
## ఆర్టీసీ డిఎం రాపూరి శ్రీనివాసరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఎండల తీవ్రత వలన జాగ్రత్తగా ఉండాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రాపురి శ్రీనివాసరావు అన్నారు. ప్రయాణికులు కొరకు చల్లటి నీరును అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ను సిద్ధమంగా ఉంచామని చెప్పారు. మంచినీటి సీసాల ద్వారా మంచినీటిని ప్రయాణికులు తమ దగ్గర అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రయాణికులు కు ఏమైనా సమాచారం కొరకు కంట్రోల్ ను సంప్రదించాలని సూచించారు.

# ఏపీఎఫ్‌డీసీ కాఫీ తోటలు పునరుద్ధరణ



**క్రైం కౌంటర్ న్యూస్,మే 22:**పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏపీఎఫ్‌డీసీ 1975 నుంచి కాఫీ సాగు చేపడుతున్నది. నాణ్యమైన కాఫీ ఉత్పత్తి చేసి మన్యం కాఫీ ఘుమఘుమలను ఖండంతరాలకు ఏపీఎఫ్‌డీసీ విస్తరించింది. సంస్థ ఉత్పత్తి చేసిన కాఫీ గింజలకు 12 సార్లు డివిజన్, జాతీయ స్థాయిలో ఫైన్‌కప్ అవార్డులు వచ్చాయి. అప్పట్లో ఏపీఎఫ్‌డీసీ రికార్డు స్థాయిలో లాభాలను అర్జించింది. ప్రతి ఏటా రూ. 22 నుంచి రూ. 25 కోట్ల లావాదేవీలు నిర్వహించేది. ఏపీఎఫ్‌డీసీ కాఫీ తోటల్లో ఆరు వేల మంది కార్మికులు పనిచేసుకుంటూ ఉపాధి పొందేవారు. కొంత కాలంగా ఏపీఎఫ్‌డీసీ కాఫీ తోటల్లో దిగుబడులు తగ్గాయి. దీనికితోడు మావోయిస్టులు కాఫీ తోటలు పంపిణీ చేయడంతో సంస్థ నష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఏజెన్సీ పది మండలాల్లో మినుములూరు, చింతపల్లి ఉత్తర, దక్షిణం, ఆర్‌వీనగర్ తూర్పు, పడమర డివిజన్ల పరిధిలో 4,010 హెక్టార్లలో ఏపీఎఫ్‌డీసీ కాఫీ సాగుచేపడుతోంది.

ఏపీఎఫ్‌డీసీపై మావోయిస్టుల ప్రభావం..

మావోయిస్టుల ఉద్యమం ఏపీఎఫ్‌డీసీపై తీవ్ర ప్రభావం చూపింది. మావోయిస్టులు సంస్థకు చెందిన కాఫీతోటలను ఆదివాసీలకు పంపిణీ చేసేయడంతో సాగు విస్తీర్ణం పడిపోయింది. మావోయిస్టులు ఏపీఎఫ్‌డీసీ సాగులోనున్న కాఫీ తోటలన్నీ ఆదివాసీలకే చెందాలని 1989 నుంచి ఆందోళ చేస్తూ 1996వ సంవత్సరంలో ఏపీఎఫ్‌డీసీ ఆస్తులపై ప్రత్యక్ష దాడులు ప్రారంభించారు. ఉద్యోగులు తోటలను విడిచి వెళ్లిపోవాలని పలుమార్లు హెచ్చరిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేశారు. 2012 నుంచి మావోయిస్టు పార్టీ సంస్థకు చెందిన కాఫీతోటలను ఆదివాసీలకి పంపిణీ చేయడం ప్రారంభించింది. ఐదేళ్లలో చింతపల్లి దక్షిణం, ఉత్తర డివిజన్లలో బలపం ప్రాంతంలో 100 హెక్టారులు, పెదవలస ఎస్టేట్‌లో 200 హెక్టారులను ఆదివాసీలకి పంపిణీ చేశారు. అలాగే ఆర్‌వీనగర్ తూర్పు, పడమర డివిజన్లలోనూ దాదాపు 600 హెక్టారుల కాఫీ తోటలను ఆదివాసీలకు పంపిణీచేశారు. ప్రస్తుతం ఆర్‌వీనగర్ తూర్పు, పడమర డివిజన్ల పరిధిలో మావోయిస్టులు పంపిణీ చేయగా మిగిలిన 1276.26హెక్టార్లలో కాఫీ సాగు జరుగుతున్నది. మావోయిస్టులు ఆదివాసీలకు పంపిణీచేసిన తోటలను పోలీసుల సహకారంతో తిరిగి స్వాధీనం చేసుకోవాలని గత ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చింది. కూటమి ప్రభుత్వం ఈ చర్యలను పూర్తిగా విరమించుకుంది.

కాఫీ తోటలు బలోపేతం

ఏపీఎఫ్‌డీసీ కాఫీ తోటలను బలోపేతరం చేసేందుకు ఈ ఏడాది కార్యాచరణ ప్రారంభించింది. 1996 నుంచి ఏపీఎఫ్‌డీసీ కావేరి రకం మొక్కలను నాటడం జరిగింది. ఈ మొక్కలు ప్రస్తుతం దిగుబడులు ఇవ్వడం లేదు. అలాగే ఏపీఎఫ్‌డీసీ తోటల్లో సుమారు 40 నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన మొక్కలు ఉన్నాయి. ఈ మొక్కలు వయస్సు మీరిపోవడం వల్ల ఆశించి దిగుబడులు రావడం లేదు. దీంతో కాఫీ తోటలను పునరుద్ధరించేందుకు వయస్సు మీరిన మొక్కలు, కావేరి రకం మొక్కలను తొలగించి కొత్త మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్‌వీనగర్, చింతపల్లి ప్రాంతాల్లో చంద్రగిరి, సెలక్షన్‌-5 రకం కాఫీ మొక్కల నర్సరీలను అభివృద్ధి చేస్తున్నారు. హెక్టారుకి 1,850 మొక్కలు నాటనున్నారు. ఏపీఎఫ్‌డీసీ ఐదు డివిజన్ల పరిధిలో పది లక్షల మొక్కలను పెంచుతున్నది. అలాగే నీడనిచ్చేందుకు మారుజాతి మొక్కల నర్సరీలను సైతం పెంచుతున్నారు. రెండు నెలల్లో తొలకరి వర్షాలు ప్రారంభం కాగానే ఈ మొక్కలను తోటల్లో నాటుతామని ఏపీఎఫ్‌డీసీ అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో గతంలో మాదిరిగా దిగుబడులు సాధించడంతోపాటు ఆదివాసీలకు కాఫీ తోటల ద్వారా ఉపాధి కల్పించేందుకు ఏపీఎఫ్‌డీసీ ముందడుగు వేస్తున్నది.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా స్పోర్ట్స్ కాంప్లెక్స్

**క్రైం కౌంటర్ న్యూస్,మే 22:** కోట్లాది రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నడిబొడ్డున నిర్మించిన మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రాలేదు కానీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మాత్రం మారిపోతోంది.ఇందిరా మైదాన ప్రాంగణంలో రూ8. 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ 2024 డిసెంబరు 5న ప్రారంభమైంది. తిరుపతి నగరపాలక సంస్థ టెండరు ద్వారా నెలకు దాదాపు రూ1. 5లక్షల అద్దెతో కేటాయింపులు కూడా చేశారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ దక్కించుకున్న హక్కుదారు సరైన వసతులు లేవంటూ కార్పొరేషన్‌కు లేఖ రాసి స్వాధీనం చేసుకోకుండా చేతులెత్తేశారన్న విమర్శలు ఉన్నాయి. దీనివల్ల కార్పొరేషన్‌కు దాదాపు రూ25 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. విజిల్ సౌండ్‌లు, క్రీడాకారుల కేరింతలతో సందడి చేయాల్సిన స్టేడియం చీకటిపడితే గంజాయి బ్యాచ్‌కు, మందుబాబులకు అడ్డాగా మారిపోయింది. బృందం పరిశీలనకు వెళ్లినప్పుడు ఓ గుర్తు తెలియని వ్యక్తి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద శవమై కనిపించాడు. ఇంతలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మద్యం మత్తులో తప్పతాగి వడదెబ్బతో చనిపోయినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. అతని పక్కనే దుర్గంధమైన ఓ కుక్క కళేబరం కనిపించింది. స్టేడియం చుట్టూ మద్యం సీసాలే దర్శనమిచ్చాయి.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించాల్సి వుంది.టెండరు దక్కించుకున్న వ్యక్తి తీసుకోకపోతే రద్దు చేసి కొత్తగా టెండరు పిలిచి కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.




# విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**క్రైం కౌంటర్ న్యూస్,మే 22:**పట్టణంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయ అధికారులు కలిసి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ సీఐ పవన్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పట్టణంలోని కిసాన్‌మాల్, మన అగ్రిస్టోర్, కోరమండల్ పర్టిలైజర్స్ దుకాణాలపై దాడులు చేశారు. అగ్రి స్టోర్ దుకాణంలో యూరి యాకు ఈ పాస్ మిషన్‌లో నమోదు చేసిన యూరియాకు తేడా ను గమనించారు. దీంతో అమ్మకాలను నిలిపివేశారు. వాటికి సరైన బిల్లులు చూపించిన అనంతరం విక్రయాలు కొనసాగించాలని ఆదే శాలు జారీ చేశారు. కిసాన్‌మాల్‌లోని పత్తి విత్తనాలకు సంబం ధించిన దస్త?త్రలు లేకపోవడం వలన సుమారు 200ప్యాకెట్ల అమ్మ కాలను నిలిపివేశారు. విజిలెన్స్ సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు అందజేయా లని, దుకాణాల దగ్గర స్టాక్ వివరాలు, ధరల పట్టికను తప్పకుండా రైతులకు కడపడే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.



# సినిమా



## రాయడానికే 50 రోజులు పట్టింది.. అసలు విషయం చెప్పిన అనంత శ్రీరామ్..

పాన్ ఇండియా లెవల్లో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ఉప్పెన బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత బుచ్చిబాబు దర్శకత్వంలో రాబోతున్న సెకండ్ మూవీ కావడంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదివరకు విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. మరోవైపు పెద్ది మూవీ సాంగ్స్ యూట్యూబ్ లో దూసుకుపోతున్నాయి. జూన్ 4న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి స్పెషల్ సాంగ్ ప్రోమో రిలీజ్ చేసింది చిత్రయూనిట్. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఇందులో రామ్ చరణ్ సరసన శృతిహాసన్, జాన్వీ కపూర్ అదిరిపోయే స్టెప్పులు చూస్తుంటే ఈ పాట వేరేలెవల్ ఉండనున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ఈ పాటకు సాహిత్యం అందించిన గేయ రచయిత అనంత శ్రీరామ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తెలుగులో నేను ఏఆర్ రెహమాన్ కు దాదాపు 30 పాటలు రాశాను. ప్రతి పాట కొత్తగానే అందించాను. ప్రయోగాలకు ఆయన ఎప్పుడూ పెద్దపీట వేస్తారు. పెద్దిలో స్పెషల్ సాంగ్ అదిరిపోతుంది. ఆ పాట రాయడానికి నాకు దాదాపు 50 రోజుల సమయం పట్టింది. రెహమాన్ బాణీల్లో ఇప్పటివరకు వచ్చినదాని కంటే కొత్త తరహా ప్రయోగం చేశారు. స్పెషల్ సాంగ్ కు ఇలాంటి బాణీలు ఇవ్వొచ్చా.. ? అని మేము ఆశ్చర్యపోయాం. ఆ ట్యూన్ వింటూనే 5 రోజులు గడిపేశాం. తర్వాత లిరిక్స్ కూడా ఇద్దరు మాట్లాడుకుంటున్నట్లుగా రాశాను. ఇక పెద్దిలో రైరా రారా పాట విని చిరంజీవి ఫోన్ చేశారు. నా జీవితాన్ని నేను చూసుకున్నట్లు ఉంది.. ఫిలాసఫీని ఇప్పటి కాలానికి తగినట్లుగా అందించావు అని చిరంజీవి చెప్పడం జీవితంలో మర్చిపోలేను " అంటూ చెప్పుకొచ్చారు అనంత శ్రీరామ్.పెద్ది నుంచి ఫుల్ స్పెషల్ సాంగ్ ను మే 23న అంటే శనివారం విడుదల చేయనున్నారు. భోపాల్ లో జరిగే గ్రాండ్ ఈవెంట్ లో ఈ పాటను రిలీజ్ చేస్తారు. ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్ ఏర్పాటు చేసి అందులో ఈ పాటను పూర్తిగా రిలీజ్ చేస్తారు. ప్రస్తుతం పెద్ది స్పెషల్ సాంగ్ ప్రోమో మాత్రం యూట్యూబ్ లో దూసుకుపోతుంది.



# నేరేడు పండ్లు తింటున్నారా..?

వేసవి కాలం ప్రారంభం కాగానే మార్కెట్లో మామిడి పండ్లతో పాటు చిన్న, ముదురు ఊదా రంగులో మెరిసిపోయే నేరేడు పండ్లు కనిపించడం మొదలవుతాయి. తీపి, పులుపు కలగలిసిన వినూత్న రుచితో ఉండే ఈ పండ్లను చాలా మంది కేవలం కాలక్షేపం కోసమో లేదా నాలుక రుచి కోసమో తింటుంటారు. కానీ ఆయుర్వేదంలో నేరేడు పండును ఒక గొప్ప సర్వరోగ నివారిణిగా, ఔషధంగా పరిగణిస్తారని మీకు తెలుసా? మండే ఎండలు, వడదెబ్బల నడుమ.. ఈ చిన్న పండు ఏసీలా శరీరాన్ని లోపలి నుండి చల్లబరచడమే కాకుండా తీవ్రమైన వ్యాధుల నుండి ఇనుప గోడలా కాపాడుతుంది. వేసవిలో నేరేడు పండు తినడం వల్ల శరీరంలో జరిగే ఆ అద్భుతమైన మార్పులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం:మధుమేహ రోగులకు సహజ అమృతం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో నేరేడు పండు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో జాంబోలిన్ అనే ప్రత్యేక మూలకం ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని పిండిపదార్థం అంత త్వరగా చక్కెరగా మారకుండా నిరోధిస్తుంది. ఈ పండు మాత్రమే కాదు.. నేరేడు గింజల పొడి కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి మార్కెట్లో విపరీతంగా అమ్ముడవుతోంది.


కడుపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

వేసవి కాలంలో మన జీర్ణశక్తి చాలా బలహీనపడుతుంది. దీనివల్ల గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు రావడం సర్వసాధారణం. నేరేడు పండులో ఫైబర్, రాగి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్టం చేసి, కడుపు నొప్పి, విరేచనాల సమస్య నుండి తక్షణ ఉపశమనాన్ని ఇస్తాయి.ఎండలోనూ ముఖానికి సహజమైన కాంతి

నేరేడు పండులో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి వేసవిలో సూర్యుని నుండి వెలువడే హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండు సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు, మరకలు మాయమై చర్మం కాంతివంతంగా మారుతుంది.

గుండెపోటు, రక్తపోటు ప్రమాదాలకు బ్రేక్

ఈ చిన్న పండులో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది హై బీపీని అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. నేరేడు పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తద్వారా గుండెపోటు,



పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

నీరసం మాయం.. రక్తం పెంపు

ఎండల తీవ్రత కారణంగా వేసవిలో మనం చాలా త్వరగా అలసిపోతుంటాం, నీరసం ఆవహిస్తుంది. నేరేడు పండులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలనువేగంగా పెంచుతుంది. ఇది రక్తహీనతసమస్యను దూరం చేస్తుంది. దీనితో పాటు ఇందులోని విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూస్తుంది.

ప్రకృతి వేసవి తాపం నుండి మనల్ని రక్షించడానికి ఇచ్చిన అద్భుతమైన కానుక నేరేడు పండు. కేవలం రుచి కోసమే కాకుండా పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సమ్మర్‌లో నేరేడు పండ్లను మీ డైట్‌లో భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# ఇవి ఎండాకాలంలో దేవుడిచ్చిన వరం..



వేసవి కాలం ప్రారంభం కాగానే అందరికీ గుర్తుకు వచ్చేది తాటి ముంజలు. ప్రకృతి ప్రసాదించిన ఈ పండు వేసవి తాపాన్ని తీర్చడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని వైద్యులు చెబుతారు. నిజానికి, తాటి ముంజలను వైద్యులు దేవుడిచ్చిన వరంగా అభివర్ణిస్తారు.పోషక విలువలు, శారీరక ఉపశమనం: తాటి ముంజల్లో బీ విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తాటి ముంజలు అధిక నీటి కంటెంట్‌ను కలిగి ఉండటం వల్ల, శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

ఔషధ గుణాలు, చర్మ సంరక్షణ:

తాటి ముంజల గుజ్జుకు ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. కాలిన గాయాలకు, మచ్చలకు పాలపొడితో కలిపి పూతగా వాడటం వల్ల అవి తగ్గుతాయి. అలాగే, ఇది మొహానికి సహజమైన కాంతిని అందించడానికి కూడా తోడ్పడుతుంది.క్యాన్సర్ నివారణ, జీర్ణవ్యవస్థ ఆరోగ్యం:

తాటి ముంజల్లో ఫైటోకెమికల్స్, ఆంథోనిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రొమ్ము క్యాన్సర్లతో పాటు ఇతర కణితులు రాకుండా నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణకోశ సమస్యలతో బాధపడేవారికి కూడా తాటి ముంజలు ఉపశమనం కలిగిస్తాయి. ఇన్‌డైజేషన్ వంటి సమస్యలను తగ్గించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాలు:

లేత తాటి ముంజలు వికారం తగ్గించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా, గర్భిణులలో గర్భధారణ ప్రారంభ దశలో వచ్చే వాంతులు, వికారాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. చికెన్‌పాక్స్ వచ్చినప్పుడు లేదా వేసవిలో వచ్చే చెమటకాయలు (ప్రిక్లీ హీట్) వంటి చర్మ సమస్యలకు కూడా తాటి ముంజలు సాంప్రదాయకంగా వాడబడుతున్నాయి. ఇవి చర్మాన్ని చల్లగా ఉంచి ఉపశమనాన్ని అందిస్తాయి.

బరువు తగ్గడంలో పాత్ర:

బరువు తగ్గాలనుకునే వారికి తాటి ముంజలు ఒక అద్భుతమైన ఆహారం. వీటిలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల, తక్కువ కేలరీలతో కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇది ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేసి, అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

సాంస్కృతిక, ఆర్థిక ప్రాముఖ్యత:

తాటి ముంజలు గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో ముఖ్యమైన ఆహార వనరు. పొలాల గట్లపై ఉండే తాటి చెట్ల నుంచి వీటిని సేకరించి అక్కడికక్కడే ఆరగించడం ప్రజల సంప్రదాయం. నగరాలు, పట్టణాల్లో కూడా వీటి వ్యాపారం విస్తృతంగా సాగుతోంది. పెద్దలకు తాటి ముంజలు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయి. ఒకప్పుడు ఇవి ఆకలిని తీర్చడానికి, జీవనోపాధిని కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడేవి. రెండు నెలల తర్వాత ఇవే పండ్లుగా మారి, తాటికాయలుగా, టెంకలుగా మారి, రకరకాలుగా ఉపయోగపడేవి. డాక్టర్లు కూడా వేసవి వడగాడ్పుల నుంచి రక్షణ పొందడానికి తాటి ముంజలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. చిన్నలకు, పెద్దలకు అన్ని విధాలుగా ఆరోగ్యకరమైన, చలవ చేసే ఆహారం తాటి ముంజలు.

# ఉప్పల్ అడ్డాలో కింగ్ కోహ్లీ పరుగుల వేట..

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ రసవత్తర పోరులో అందరి కళ్ళు ఆర్సీబీ రన్ మెషిన్ విరాట్ కోహ్లీపైనే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం 58 పరుగులు సాధిస్తే, క్రికెట్ చరిత్రలో మరెవరికీ సాధ్యం కాని ఓ అద్భుత రికార్డును తన ఖాతాలో వేసుకోనున్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో రన్ మెషిన్ సరికొత్త చరిత్ర..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో విరాట్ కోహ్లీ రికార్డుల గురించి ఎంత చెప్పినా తక్కువే. పరుగుల వరద పారించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న కింగ్ కోహ్లీ, ఇప్పుడు మరో సంచలన మైలురాయికి చేరువయ్యాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ మరో 58 పరుగులు చేస్తే.. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా నాలుగు సీజన్లలో 600కు పైగా పరుగులు చేసిన మొట్టమొదటి బ్యాటర్‌గా విశ్వరూపం ప్రదర్శించనున్నాడు. గత మూడు సీజన్లలో (2023, 2024, 2025) అద్భుత ఫామ్‌తో వరుసగా 600 ప్లస్ పరుగులు బాదిన కోహ్లీ, ఈ ఏడాది కూడా అదే జోరును కొనసాగిస్తూ ఈ అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు.

దిగ్గజాల రికార్డులను బద్దలు కొట్టే తరుణం..

ఐపీఎల్‌లో వరుస సీజన్లలో పరుగుల వేట సాగించిన వీరులు కొందరే ఉన్నారు. గతంలో క్రిస్ గేల్ (2011, 2012, 2013), డేవిడ్ వార్నర్ (2016, 2017, 2019), కేఎల్ రాహుల్ (2020, 2021, 2022) లాంటి దిగ్గజాలు వరుసగా



మూడు సీజన్లలో 600 పైగా పరుగులు సాధించి రికార్డు సృష్టించారు. అయితే, వీరెవ్వరికీ కూడా వరుసగా నాలుగో సీజన్లో ఆ మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోవడం సాధ్యపడలేదు. ఇప్పుడు విరాట్ కోహ్లీ ఆ ముగ్గురు ఆటగాళ్ల రికార్డులను అధిగమించి, 'నాలుగు వరుస సీజన్ల' సరికొత్త సామ్రాజ్యాన్ని స్థాపించేందుకు సిద్ధమయ్యాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 | సంచిక : 177 | శనివారం 23- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....

## పూర్తి ఉచితంగా హోంగార్డులకు ఆరోగ్య బీమా: హోం మంత్రి అనిత



క్రైం కౌంటర్ న్యూస్ మే 22: విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉ ండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ధి పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

## కడప కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేశ్

క్రైం కౌంటర్ న్యూస్ మే 22: ఈ రోజు జగన్ ప్రెస్‌మీట్ చూశాక ఆయనకు చీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వవచ్చని అనిపించింది. తల్లిని, చెల్లిని తరిమివేశాడు. బాబాయ్‌ని లేపేసి మరో చెల్లికి అన్యాయం చేశాడు. సొంత జిల్లాను, సొంత నియోజకవ ర్గ ప్రజలను మోసం చేశాడు. రాయలసీమలో పుట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్‌రెడ్డి' అని మంత్రి లోకేశ్ నిప్పులు చెరిగారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన గురువారం సాయంత్రం కడపకు చేరుకున్నారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. '2019లో సొంత బాబాయిని లేపేసిన జగన్‌రెడ్డి తొలుత గుండెపోటు అన్నారు. తరువాత గొడ్డలివేటు బయటికి వచ్చింది. దొంగ పేపరులో నారాసుర రక్తచరిత్ర అని చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫొటో వేశారు. తరువాత జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైసీపీకి ముద్దుగా గొడ్డలి పార్టీ అని పేరు పెట్టాం. రప్పా రప్పా అన్నది వారేకదా. జగన్ సినిమా చూపిస్తే ఎండ్ కార్డ్ చేసే బాధ్యత మా క్యాడర్‌దే. జగన్ నటనకు కచ్చితంగా అస్కార్ అవార్డు వస్తుంది. ఆ నటన చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. బయట ముద్దులు పెట్టి లోపలి గొడ్డలి పోటు వేస్తున్నాడు. ప్రతిపక్షంలోనే భయపడలేదు. ఇప్పుడు భయపడతామా..! కడపలో ఓ పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నాడు. త్వరలో టైం వస్తుంది. చట్టాలు ఉల్లంఘించే వారిని వదిలేది లేదు' అని లోకేశ్ అన్నారు.

ఇటీవల ఒక జర్నలిస్టు ఎంత అన్యాయంగా మర్డరు అయ్యాడో చూశాం. సైకో





బ్యాచ్ కుట్రలు సాగవు. జనసేన ముసుగులో మనల్ని, టీడీపీ ముసుగులో జనసేనను ఫేక్ అకౌంట్లతో ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. మనమంతా అప్రమత్తంగా ఉండాలి. కూటమి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి జగన్ ముఠా కుట్రను తిప్పికొట్టాలి. దేవుని గడపలో కూడా కులమతాల మధ్యచిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టే బాధ్యత కార్యకర్తలపై ఉంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున చంద్రబాబు పక్కనే సాధారణ నేతలకు పొలిట్‌బ్యూరో పదవులు ఇచ్చి కూర్చోబెట్టాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పల్నాడులో చంద్రయ్య మెడపై కత్తి పెట్టి వైసీపీ నేతలు తమ నాయకుడికి జై కొట్టాలని అంటే జై తెలుగుదేశం అని ప్రాణాలు ఇచ్చాడు. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలను కాపాడుకునేందుకు కార్యకర్తనే ముందు అనేది నినాదం' అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పేర్కొంటూ వాటిని ప్రజలకు వివరించాలని కోరారు. కార్యకర్తల సమావేశం అనంతరం లోకేశ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాత్రికి కడపలోనే బస చేశారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలంలో సోలార్ పవర్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు.



# ధర పాతాళం - దిగుబడి శూన్యం

క్రైం కౌంటర్ న్యూస్ మే 22: రాయలసీమ ప్రాంతంలో మామిడి పండ్లకు ఒక ప్రత్యేకత ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, రాజస్థాన్, కోయంబేడు వివిధ ప్రాంతాలకు మామిడి సరఫరా చేస్తారు. రోజు వందల సంఖ్య లో వాహనాలు తరలి వెళ్తాయి. ఐదేళ్లగా మామి డి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ధర ఉంటే దిగుబడి ఉండదు, దిగుబడి ఉంటే ధర ఉండదు, ఈ ఏడాది మామిడి రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. మామిడి రైతు ఇంట కష్టాలు, కంట కన్నీళ్లే కనిపిస్తున్నాయి. సాధారణంగా మార్కెట్‌లో దిగుబడి ఉంటే ధర ఉండదు, ధర ఉంటే దిగుబడి ఉండదు. అయితే ఇప్పుడు మామిడిలో ధర లేదు దిగుబడి లేదు.మామిడి రైతుకు ఆశా నిరాశలే...మిగిలాయి... చేతికందిన దిగుబడి మార్కెట్‌కి తరలిస్తే రైతులను వ్యాపారి నిలువునా ముంచుతున్నాడు. తీసుకునే సమ యంలో చెప్పిన ధరకు చివరికి డబ్బు ఇచ్చే సమ యంలో రైతు చేతికందేది మరో ధర. దీంతో ఆరుగాలం శ్రమించే మామిడి రైతుకు దిగుబడి వచ్చి నా రాకపోయినా కష్టాలు, నష్టాలు, తప్పడం లేదు. నీడ పాటున కూర్చుని మార్కెట్ చేసే వ్యా పారికి మాత్రం లాభాలపైన లాభాలు వస్తున్నా యి. కమిషన్, లేబర్, జాక్పాట్, తరుగు, చాటను అంటాడు, ఇలా ప్రతి ఒక్కదానిపై కోత పెట్టి సొ మ్ము చేసుకునే వ్యాపారి బాగుపడుతున్నాడు.ప్రకృతి వైపరీత్యాలు మామిడి రైతులను పట్టిపీడిస్తున్నాయి. దీంతో సస్యరక్షణ చర్యలు మామిడి రైతుల పాలిట అదనపు పెట్టుబడులు వస్తున్నాయి. గతంలో ఒకటి రెండుసార్లు సస్యరక్షణ చర్యలు చేపట్టేవారు. అయితే బంక తెగుళ్లు, మం గు తెగుళ్లు, పురుగుల బెడదతో ప్రతి రైతు నాలుగు నుంచి ఐదు సార్లు సస్యరక్షణ చర్యలను చేపట్టాల్సివస్తోంది. ఎకరాకు 60 చెట్లు చొప్పున ఒక చెట్టుకు పది నుంచి 15 లీటర్లు పిచికారీ చేయాల్సి వస్తోంది. ఈ లెక్కన ఎకరాకు 900 నుంచి 1000లీటర్ల పిచికారీ చేయాల్సి వస్తోంది. దీనికి మందులకు సుమారు రూ. 3వేలు నుంచి రూ3,500లు ఖర్చు వస్తోంది. ఇది ఇలా ఎకరాకు మూడు, నాలుగు సార్లు సస్యరక్షణకు రూ. 12వేలు నుంచి రూ. 15వేలు వరకు ఖర్చు చేస్తున్నారు. దీంతో మామిడి రైతులపై అదనపు భారం పడిందనే చెప్పవచ్చు.

కుదేలైన ధరలు...

మార్కెట్‌లో మామిడి ధరలు ఒకసారిగా కుదేలయ్యాయి. మామిడిలో బెనిషారకం టన్ను రూ. 40 వేలు నుంచి రూ. 45వేలు ఉండేది. అయితే ప్రస్తు తం రూ. 25వేలు నుంచి రూ. 30వేలు పడిపోయిం ది. లాల్‌బార్ టన్ను రూ. 25వేలు రూ. 30వేలు ఉండేది. ప్రస్తుతం రూ. 15వేలు నుంచి రూ. 18 వేలు పడిపోయింది. బెంగళూరుకు రకం మామి డి టన్ను రూ. 12 వేలు నుంచి రూ. 15వేలు ఉండే ది. ప్రస్తుతం రూ. 5వేలు నుంచి రూ. 6వేలు పడిపోయింది. ఖాదర్ రకం టన్ను మామిడి రూ. 45 వేలు నుంచి రూ. 60వేలు ఉండేది. ప్రస్తుతం రూ. 30వేలు నుంచి రూ. 35వేలకు పడిపోయింది. ఇలా ఇమామ్ పసందు వివిధ మామి డి రకాలు ధరలు పూర్తిగా పడిపోవడంతో రైతుకు అరకొర దిగుబడి వచ్చిన ఖర్చులు పెరిగి నష్టాలు తప్పడం లేదు.

వ్యాపారి చెప్పిందే ధర....

రాయచోటి మార్కెట్‌లో దళారులు, చెప్పింది. ధర రైతుకు చెప్పే ధర ఒకటి తీరా మార్కెట్ కి వచ్చి న తరువాత ధర మరొకటి ఇస్తారు. రైతు స్వతంత్రంగా ధర చెప్పే హక్కు కూడా లేని పరిస్థితి. రాయచోటి వ్యాపారులే చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సుండుపల్లి, వివిధ ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసి మామిడి కాయలను రైతుల నుంచి కొనుగోలు చేసి రైతులను నిలువునా ముంచుతున్నారు. వీరిని ప్రశ్నించే నాథుడే లేరు. వీరి నుంచి రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ధర తగ్గించి ఇచ్చారు

మామిడితోట వద్దకు వచ్చిన వ్యాపారి లోడు కాయలు చూసి రాయచోటిలో 1వ మండి హాజీ సయ్యద్ మగ్బుల్ మండి కొస్తే బేనిషా టన్ను రూ. 30వేలు లాల్‌బార్ టన్ను రూ. 15వేలు పట్టీ కట్టి డబ్బు ఇచ్చినట్లు తెలిపారు. ఇదేమి దగా అని అడిగితే మంగు వచ్చాయని, ఇంతే అని చెప్పడం విడ్డూరంగా ఉ ందన్నారు. రైతు, ప్రభుత్వం వ్యాపారులపై చర్యలు తీసుకుని రైతులను కాపాడాలని కోరారు.

# అర్ధరాత్రి యువకుల హల్‌చల్.




క్రైం కౌంటర్ న్యూస్ మే 22: విజయవాడ నగరంలోని పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో యువకులు రెచ్చిపోయారు. స్థానిక హై టెన్షన్ లైన్ రహదారిపై రెండు వర్గాలకు చెందిన యువకులు తమ కార్లతో ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఒకరినొకరు కార్లతో ఢీకొట్టుకుంటూ హల్‌చల్ చేశారు. గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.దీంతో పోలీసులకు సమాచారం అందించారు. సీఐ పవన్ కిషోర్ అక్కడికి చేరుకుని.. ఇరు వర్గాలకు చెందిన యువకులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రెడ్ జోన్' హెచ్చరికలు జారీ చేసిన ఐఈఏ


క్రైం కౌంటర్ న్యూస్ మే 22: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్, గ్యాస్ కొరత ఏర్పడ్డ సంగతి తెలిసిందే. రోజు రోజుకు సమస్య తీవ్రతరం అవుతోంది. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. అంతేకాదు.. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం నౌకలు ఆయిల్, గ్యాస్ రవాణా చేసే హోర్ముజ్ జలసంధి కూడా మూతపడింది. అమెరికా-ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూత పడటం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో ప్రతీరోజూ 13 నుంచి 14 మిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్ సప్లై నిలిచిపోయిందని ఇంటర్ నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ తెలిపారు. హోర్ముజ్‌ను మళ్లీ తెరవకపోవటం.. నౌకలు ప్రయాణించడానికి ప్రత్యామ్నాయ దారులు లేకపోవటంతో సప్లై మరింత దారుణంగా పడిపోయిందని బిరోల్ అన్నారు. సప్లై నిలిచిపోవటం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ నిల్వలు వేగంగా కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఐఈఏ, 32 సభ్య దేశాలు కలిసి మార్కెట్లోకి విడుదల చేసిన రికార్డు స్థాయి 400 మిలియన్ బ్యారెళ్ల అత్యవసర చమురు నిల్వలు కూడా పూర్తిగా హరించుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

'రెడ్ జోన్' హెచ్చరికలు.. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా



ప్రపంచ ఆయిల్ మార్కెట్ త్వరలో తీవ్ర ప్రమాదకరమైన 'రెడ్ జోన్'లోకి ప్రవేశిస్తుందని ఇంటర్‌నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ చీఫ్ ఫాతిహ్ బిరోల్ హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్ కారణంగా క్రూడ్ ఆయిల్ సప్లై స్తంభించి.. ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు.

# బనవాసిలోని పశు క్షేత్రంలో 8 పశువులకు పాజిటివ్




క్రైం కౌంటర్ న్యూస్ మే 22: పశువుల పునరుత్పత్తి వ్యవస్థను దెబ్బతీసే అత్యంత ప్రమాదకర బ్రూసెల్లోసిస్ బ్యాక్టీరియా వ్యాప్తి కలవరపాటుకు గురిచేస్తోంది. కర్నూలు జిల్లా బనవాసి జెర్సీ పశుక్షేత్రంలోని ఆబోతు వీర్య నిల్వ కేంద్రంలో ఎనిమిది పశువులతోపాటు వాటిని సంరక్షించే ఇద్దరు కూలీలకు కూడా బ్రూసెల్లోసిస్ వ్యాధి సోకినట్టు నిర్ధారణ అయింది. ఈ జబ్బు క్రమంగా మనుషులకూ విస్తరించే ప్రమాదం ఉందని పరిసర గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే.. వ్యాధి విస్తరించకుండా వీర్య నిల్వ కేంద్రం వైద్యులు నివారణ చర్యలు చేపట్టారు. బ్రూసెల్లోసిస్ సోకిన ఎనిమిది పశువులను, ఇద్దరు కార్మికులను క్వారంటైన్‌కు తరలించి ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. అలాగే ఆ ఆబోతుల నుంచి తీసిన వీర్యాన్ని నిర్వీర్యం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు ఏడాది నుంచి సేకరించిన సుమారు రూ. 3. 85కోట్ల విలువైన 1.28 లక్షల వీర్యం డోసులను నిర్వీర్యం చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ బ్యాక్టీరియా విస్తరించకుండా పరిసర గ్రామాల్లో కూడా పశువులకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తామని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హేమంత్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి జెర్సీ పశుక్షేత్రాన్ని 1986లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇక్కడ ముర్రాజాతి సంతతి, జెర్సీ జాతి, హోల్‌స్టీమ్ ఫ్రీషిమన్ జాతి (హెచ్ఎ?ఫ), క్రాస్ బీడ్ జెర్సీ జాతి (సీబీజెవై), సీబీహెచ్ఎ?ఫ, ఐజిఐఆర్.. వంటి రకాల జాతులకు చెందిన 88 ఆవులు, గేదెల జాతికి చెందిన ఎద్దులు, దున్నపోతులు ఉన్నాయి. వీటి ద్వారా ఏటా దాదాపు 17-20 లక్షల డోసులకు పైగా వీర్యాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. వీటి ఆరోగ్యంపై అనేక జాగ్రత్తలు తీసుకుంటుంటారు. క్రమం తప్పకుండా నిర్వహించే పరీక్షల్లో భాగంగా ఇటీవల 88 పశువుల రక్త నమూనాలను బెంగళూరులోని ఎస్ఆర్‌డీడీఎల్ ల్యాబ్‌కు పంపించారు. అక్కడ పరీక్షల్లో జెర్సీ జాతికి చెందిన 5ఎద్దులు, ముర్రా జాతికి చెందిన 3దున్నపోతులకు బ్రూసెల్లోసిస్ బ్యాక్టీరియా పాజిటివ్ వచ్చింది. వాటి సంరక్షణ కోసం పనిచేస్తున్న కూలీల రక్త నమూనాలను కూడా పరీక్షలకు పంపగా ఇద్దరికి బ్రూసెల్లోసిస్ సోకినట్టు నిర్ధారణ అయింది. దీంతో వీర్య నిల్వ కేంద్రం వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. బ్యాక్టీరియా సోకిన పశువులను కిలోమీటరు దూరంలో క్వారంటైన్‌లో ఉంచారు. ఇద్దరు కూలీలను కూడా ప్రత్యేక క్వారంటైన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా కిలోమీటరు పరిధిలో ప్రత్యేక మందులు చల్లుతున్నారు. రెండేళ్ల క్రితం కూడా ఇదే క్షేత్రంలో ఒక దున్నపోతుకు ఈ బ్యాక్టీరియా సోకింది.

ఎలా వ్యాప్తి చెందుతుంది..?

బ్రూసెల్లా అబార్టస్ అనే బ్యాక్టీరియా ద్వారా బ్రూసెల్లోసిస్ జబ్బు వ్యాపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇది పశువుల నుంచి మనుషులకు కూడా వ్యాపించే అంటు వ్యాధి. ఈ బ్యాక్టీరియా సోకిన జంతువుల నుంచి సేకరించిన పాశ్చరైజ్ చేయని (పచ్చి) పాలు, ఆ పాలతో చేసిన పన్నీరు, జున్ను వంటి పాల ఉత్పత్తులు తీసుకోవడం వల్ల ఇది మనుషులకు వ్యాపిస్తుంది. అలాగే వ్యాధి సోకిన జంతువులు ఉన్న పరిసరాలు, పశువుల పాకల్లో గాలి ద్వారా బ్యాక్టీరియా మనుషుల శ్వాస కోశంలోకి ప్రవేశించి ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని పశు వైద్యులు తెలిపారు.

ఇవీ లక్షణాలు..

బ్రూసెల్లా బ్యాక్టీరియా సోకిన వారిలో జ్వరం, తలనొప్పి, కడుపు నొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, వెన్నునొప్పి, చెమటలు పట్టడం, ఆయాసం, బరువు తగ్గడం, ఆకలి వేయకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి సోకిన వారికి కీళ్ల నొప్పులు జీవితకాలం వేధించే ప్రమాదం ఉందని వైద్యులు పేర్కొన్నారు. ఈ వ్యాధి ముదురుతున్న కొద్దీ కాలేయం, గుండె, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుందని తెలిపారు. అలాగే ఈ వ్యాధి సోకిన సూడి పశువుల్లో అకాల గర్భస్రావం జరుగుతుంది. సంతానోత్పత్తి తగ్గిపోతుంది. పశువుల్లో బ్రూసెల్లోసి?సను శాశ్వతంగా నయం చేయడానికి మందులు లేవు.

# మాట వినని ఎమ్మెల్యేలకు తెగేసి చెప్పిన చంద్రబాబు

క్రైం కౌంటర్ న్యూస్ మే 22: ప్రభుత్వం ఎంత బాగా పనిచేసినా.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకుంటే ఫలితం ఉండదు. ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికలే దీనికి నిదర్శనం. రెండేళ్లుగా పదే పదే ఎమ్మెల్యేల పనితీరు మార్చుకోమని చెబుతూ వస్తున్నాను.. ఇక చెప్పడం ఉండదు. చేతలే..! మాట వినని ఎమ్మెల్యేలను పార్టీ మోయదు' అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా గురువారం పొలిట్‌బ్యూరో సమావేశాన్ని వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయం నుంచి చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ పాల్గొనగా.. వేర్వేరు ప్రదేశాల నుంచి మిగిలిన 27 మంది పొలిట్‌బ్యూరో సభ్యులు హాజరయ్యారు. ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడుపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు.. పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్లో ఇటీవలి ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి పాలయ్యాయి. బెంగాల్లో శాంతిభద్రతల వైఫల్యం తీవ్రంగా ప్రభావితం చేసింది. అధికార పార్టీ నేతల అరాచకాలను ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అభివృద్ధిపరంగా బాగాచేసినా ఎమ్మెల్యేల అవినీతి ఆ పార్టీ ఓటమికి కారణమైంది.కేరళలో లెఫ్ట్ కూటమి ఓటమికి అవినీతి.. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ ఉదాసీనత ప్రధాన కారణాలుగా నిలిచాయి. వీటిని అర్థం చేసుకుని మన పనితీరును చక్కదిద్దుకుంటే 2029 ఎన్నికల్లో మన గెలుపును ఎవ్వరూ ఆపలేరు' అని తేల్చిచెప్పారు. పార్టీ లైన్ దాటి పనిచేసే వారు తమను తాము సరిదిద్దుకోవడానికి ఇదే సరైన సమయమన్నారు. తర్వాత బాధపడి ప్రయోజనం ఉండదని.. అలాంటి వారిని ఉపేక్షించే ప్రశ్నే లేదన్నారు. తప్పు చేసినా మిమ్మల్ని మోస్తానని మాత్రం అనుకోవద్దన్నారు.

స్త్రీశక్తి థీమ్‌తో మహానాడు..

ఈసారి మహానాడును స్త్రీశక్తి థీమ్‌తో నిర్వహించాలని, మహిళలకే పెద్దపీట వేయాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు, మహిళా సాధికారతకు, వారికి హక్కులు కల్పించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నామో విశదీకరించాలని సీఎం సూచించారు. ప్రతి పథకంలోనూ మహిళలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామని గుర్తుచేశారు. సుమారు రెండున్నర గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో మహానాడు నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఏయే తీర్మానాలు ప్రవేశపెట్టాలి.. వాటి సారాంశం ఏ విధంగా ఉండాలి వంటి అంశాలపై చంద్రబాబు కీలక సూచనలు చేశారు. మొత్తంగా 20 తీర్మానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇందులో ఏపీ నుంచి 10, తెలంగాణ నుంచి 4, అండమాన్ నుంచి 1.. మరో 4 ఉమ్మడి తీర్మానాలు, కీలక రాజకీయ తీర్మానం చేపడతారు. వీటితోపాటు ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపడుతున్న కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి, పెట్టుబడులపై కూలంకషంగా చర్చించాలని సీఎం ఆదేశించారు. 'నా దేశం.. నా బాధ్యత' పేరుతో పొదుపు చర్యలకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేకంగా చర్చజరపాలని సూచించారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలను, కుట్రలను బహిర్గతం చేయడంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచేలా ఉండాలని పొలిట్‌బ్యూరో అభిప్రాయపడింది. తెలుగుదేశం చరిత్ర, ఎన్టీఆర్ సిద్ధాంతాలు నేటి తరానికి తెలిసేలా మహానాడులో ప్రజెంటేషన్స్ ఇవ్వనున్నారు. అన్ని క్లస్టర్లలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టి మహానాడును ప్రారంభించాలని నిర్ణయించారు.

వక్తలు సమయ పాలన పాటించాల్సిందే..

ఈసారి మహానాడు హైబ్రిడ్ విధానంలో జరుగుతున్నా.. దాని స్ఫూర్తి మాత్రం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని పండుగలా చేపట్టాలన్నారు. రెండ్రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగురవేయాలని.. అగ్రనాయకత్వం మొదలుకొని క్షేత్రస్థాయి కార్యకర్త వరకు భాగస్వాములను చేయాలన్నారు. 'ఉదయం 9గంటలకు ఠంచనుగా ప్రారంభించి సాయంత్రం 5కు ముగించాలి. వక్తలు సమయపాలన తప్పనిసరిగా పాటించేలా చూడాలి. శుక్రవారం నుంచే పార్టీ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, మహానాడు నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించాలి. కార్యకర్తే అధినేత అనేది ఈ మహానాడులో ప్రతిఫలించాలి' అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును చంద్రబాబు ఆదేశించారు. మండల స్థాయిలో మహానాడు నిర్వహిస్తే సరిపోతుందని కొందరు చేసిన సూచనను ఆయన తోసిపుచ్చారు. క్లస్టర్ స్థాయిలో నిర్వహిస్తేనే కార్యకర్తల్లో జోష్ ఉంటుందన్నారు.



# కనిగిరిలో 48.3 డిగ్రీల ఉష్ణోగ్రత

**క్రైం కౌంటర్ న్యూస్ మే 22:** భానుడి భగభగలకు రాష్ట్రం అగ్నిగుండంలా మారింది. వడదెబ్బకు రాష్ట్రవ్యాప్తంగా 17 మంది మరణించారు. గురువారం ఉదయం నుంచే ఎండలు ఠారెత్తించాయి. తీవ్ర వడగాడ్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మూగజీవాలు సైతం ఎండకు తాళలేక నీడ కోసం చెట్ల కిందకు చేరాయి. రోహిణి కార్తె రాక ముందే రాష్ట్రంలో రోళ్లు పగిలేలా ఎండలు కాస్తున్నాయి. థార్ ఎడారి నుంచి వేడి గాలులు వాయువ్య, మధ్యభారతం మీదుగా కోస్తాంధ్ర, రాయలసీమ వరకు వీస్తున్నాయి. రుతుపవన ముందస్తు వర్షాలు తగ్గడం, ఉత్తరాదిలో వెస్టర్న్ డిస్ట్రబెన్స్ ప్రభావం లేకపోవడంతో ఎడారి గాలుల్లో తేమశాతం గణనీయంగా తగ్గింది. దీంతో తీవ్రమైన వడగాడ్పులకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉదయం ఏడు గంటల నుంచే సూర్యకిరణాలు నేరుగా భూమిని తాకడం, ఆకాశం నిర్మలంగా ఉండడంతో భరించలేని ఎండ కాసింది. కోస్తాలో తేమ ఎక్కువగా ఉండి ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరయ్యారు. మిగిలిన ప్రాంతాల్లో గాలిలో తేమ శాతం పడిపోయి, పొడిగాలులు తీవ్రత పెరిగింది. దీంతో అనేక ప్రాంతాలు మధ్యాహ్నానికి అగ్నిగుండంలా మారాయి. ఇళ్లల్లోనూ వేడి తీవ్రతకు జనం తాళలేకపోయారు. ఏసీల వినియోగం భారీగా పెరిగింది. 60 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 219 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. 18 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా, అన్ని జిల్లాల్లోనూ 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 200 చోట్ల 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదైంది.

మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వడగాడ్పులకు ఏలూరు జిల్లాలో నలుగురు, ప్రకాశం జిల్లాలో ముగ్గురు, నెల్లూరు, విజయనగరం, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో ఇద్దరు చొప్పున, కృష్ణా, నంద్యాల, పశ్చిమగోదావరి, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కరు మరణించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఎండవేడిమికి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంటలు చెలరేగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అలాగే, ఎండ వేడికి తట్టుకోలేక ప్రతిరోజూ లక్షలాది కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం వేములపల్లిలోని ఒక కోళ్ల ఫారంలో గురువారం 200 కోళ్ల వరకూ చనిపోయాయి. దాదాపు అన్ని కోళ్లఫారాల్లోనే ఇదే పరిస్థితి నెలకొంది.

నేడు ఏ జిల్లాలో ఎంత ఉష్ణోగ్రత?

శుక్రవారం 15 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 219 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో 45–47 డిగ్రీలు, కాకినాడ, నెల్లూరు జిల్లాల్లో 43–45, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 40–43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉండొచ్చని పేర్కొంది. కాగా, ఈనెల 26 వరకు అనేకచోట్ల వడగాడ్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలో తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

పిడుగుపడి వ్యక్తి మృతి

దక్షిణ ఒడిశా పరిసరాల్లో ఆవరించిన ఉపరితల ఆవర్తనం, మధ్య బంగాళాఖాతం నుంచి తమిళనాడు మీదుగా నైరుతి బంగాళాఖాతం వరకు విస్తరించిన ఉపరితలద్రోణి ప్రభావంతో గురువారం అక్కడక్కడ పిడుగులతో వర్షాలు కురిశాయి. విజయనగరం జిల్లా వేపాడ మండలం సోంపురంలో పిడుగుపడి ఒక వ్యక్తి మృతి చెందారు. మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.

తిరుమలలో భానుడి భగభగలు

తిరుమలలో ఎండ తీవ్రత అధికంగా ఉంది. కిలోమీటర్ల కొద్దీ రద్దీ, భానుడి సెగలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం పాదరక్షలు లేని భక్తులు కాలుతున్న నేలపై నడవలేక పరుగులు తీస్తున్న దృశ్యాలు కనిపించాయి. నాలుగు మాడవీధులను ట్యాంకర్ల నీటితో తడుపుతున్నా కాసేపటికే ఆవిరైపోతోంది. దీంతో భక్తులు కూలింగ్ పెయింట్, రెడ్‌కార్పెట్‌పై త్వరత్వరగా నడుస్తూ షెడ్ల కిందకు చేరుకుంటున్నారు.

# పట్టణాభివృద్ధికి యూకే సహకారం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 22:** పట్టణాల్లో మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక రవాణా వ్యవస్థల అభివృద్ధి లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రతినిధి బృందంతో రాష్ట్ర అధికారులు గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి యూకే డిపార్ట్‌మెంట్ ఫర్ బిజినెస్ అండ్ ట్రేడ్ ప్రతినిధి చాజ్‌వాలియా, బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ (హైదరాబాద్) గారెత్ విన్ ఓవెన్, రాష్ట్ర ప్రభుత్వం తరపున మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్, ఏడీసీఎల్, ఏజీఐసీఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు. పవర్ జనరేషన్, ట్రాన్స్‌మిషన్ రంగాల్లో సహకారం, గ్రీన్ మొబిలిటీ, ఆధునిక పట్టణ రవాణా వ్యవస్థలు, నదీతీర అభివృద్ధి, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణాల్లో ఎనర్జీ ఎఫిషియెన్సీ కోసం డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్స్‌పై చర్చించారు. పెద్ద ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై విస్తృతంగా చర్చించారు. యూకే ప్రతినిధులు ఎక్స్ఛేంజ్ ఫైనాన్స్ మోడల్స్, పీపీపీ విధానాల ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలను వివరించారు. సుస్థిర పట్టణాభివృద్ధి కోసం ప్రాజెక్టుల పైప్‌లైన్‌ను బలోపేతం చేసి, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్యాటకం, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ రంగాల్లో సహకరించుకోవాలని ఇరుపక్షాలు నిర్ణయించాయి. చర్చల్లో తీసుకున్న అంశాల అమలుపై త్వరలోనే మరో సమావేశం నిర్వహించనున్నారు.


# 285 మిలియన్ యూనిట్లు దాటిన వినియోగం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 22:** మండుతున్న ఎండలతో రాష్ట్రం నిప్పుల కుంపటిగా మారింది. ప్రజలు దాదాపుగా ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఎండల తీవ్రతకు అనుగుణంగా గృహ వినియోగం భారీగా ఉండటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ గత రెండు రోజులుగా గణనీయంగా పెరిగింది. గురువారం రాష్ట్ర విద్యుత్తు శాఖ చరిత్రలోనే రికార్డు స్థాయిలో 285 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. బుధవారం 278.9 ఎం.యూ. విద్యుత్తు వినియోగించారు. గతేడాది ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠంగా 256 ఎంయూ వినియోగం మాత్రమే నమోదైంది. ఈ ఏడాది మార్చి 7న గరిష్ఠంగా 274.6 ఎంయూలు వినియోగించారు. మార్చి ప్రారంభం నుంచే ఉష్ణోగ్రతలు 35డిగ్రీల పైబడడం విద్యుత్తు వినియోగం భారీగా పెరగడానికి కారణమని అధికారులు అన్నారు. గత ఐదేళ్లలో ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ విద్యుత్తు వినియోగం సగటున 256 మిలియన్ యూనిట్లు మాత్రమే. దీని ఆధారంగా ఈ ఏడాది మేలో గరిష్ఠ డిమాండ్ 280 ఎంయూ ఉండొచ్చని అంచనా వేయగా, గురువారం 285 ఎంయూను తాకింది. ఇదే పరిస్థితి కొనసాగితే మే నెలాఖరు నాటికి 300 ఎంయూలకు చేరినా ఆశ్చర్యం లేదని అధికారులు చెబుతున్నారు. అంచనాలకు మించి వినియోగం జరుగుతున్నా ఎక్కడా అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జెన్కో ఆధ్వర్యంలోని థర్మల్, హైడల్ కేంద్రాలు రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి చేస్తున్నాయి.

## మంత్రుల కమిటీ, అధికారులకు సీఎం నిర్దేశం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 22:** రాష్ట్రంలో ఆమోదం పొందిన ప్రాజెక్టులను ఈ ఏడాది సెప్టెంబరులోగా గ్రౌండింగ్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. 2028 డిసెంబరు నాటికి ఆయా సంస్థలు కార్యాలయాలను ప్రారంభించాల్సిందేనని స్పష్టం చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం గురువారం సమీక్షించారు. ఎంవోయూల స్థితిగతులపై ఆరా తీశారు. ఈ ఒప్పందాలపై మంత్రి లోకేశ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రుల కమిటీ తీసుకున్న చర్యలను వివరించారు. రాబోయే 23 నెలల్లో 756 ప్రాజెక్టుల ద్వారా రూ.21,64,756 కోట్ల పెట్టుబడితో 21,20,567 మందికి ఉద్యోగాలు కల్పించనున్నామని లోకేశ్ వెల్లడించారు. దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెబ్‌సైట్‌లో ఉంచుతామని ప్రకటించారు. పెట్టుబడుల సాధనలోనూ, ప్రైవేటు రంగంలో పరిశ్రమలను ఆకట్టుకోవడంలోనూ ఏపీ పేరు మార్మోగుతోందని లోకేశ్ తెలిపారు.ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతుల వివరాలు, ఉద్యోగ కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూ కేటాయింపుల్లో తొలుత పర్యాటక ప్రాజెక్టులకు, ఆ తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. సూర్యలంక బీచ్ ఫ్రంట్‌ను గోవా ప్లస్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాలని, బాపట్ల బీచ్‌కు త్వరలోనే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టును చేపట్టాలన్నారు. సెమీ కండక్టర్లు, ఎలక్ష?ట్రనిక్ కాంపోనెంట్ల తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఏపీ నిర్దేశించుకున్న 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలని సూచించారు. ఇప్పటికే 99 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. చెత్త నుంచి విద్యుదుత్పత్తితో పాటు పోర్టులు, షిప్ బిల్డింగ్, ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా రాష్ట్రంలో భూ సేకరణపై వివాదాలు ఏర్పడలేదని, రైతులతో పాటు పరిశ్రమలకు, ప్రభుత్వానికీ ప్రయోజనం కలిగేలా భూసేకరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ద్వారా రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులు ఆమోదం పొందాయని సీఎం గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రాజెక్టుల వేగవంతమైన గ్రౌండింగ్ ఏర్పాట్లను ప్రత్యేక మానిటరింగ్ సెల్ పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దనరెడ్డి, సీఎస్ సాయిప్రసాద్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# 14 కిలోలు రైలులో తరలిస్తుండగా పట్టివేత, ఇద్దరి అరెస్ట్

**క్రైం కౌంటర్ న్యూస్ మే 22:** బ్రహ్మపుర్ నుంచి విశాఖపట్నం వెళుతున్న రైలులో విజయనగరం జిల్లా చీపురుపల్లి పోలీసులు సోదాలు నిర్వహించి 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేరళకు చెందిన కొడవలం దేవీనాథ్, ఏదోతా పటమాటు జోసట?ఫను అరెస్ట చేశారు. చీపురుపల్లి సీఐ జి.శంకరరావు కథనం మేరకు.. కేరళ రాష్ట్రం కసర్‌గాడ్ జిల్లా కొడవలం గ్రామానికి చెందిన దేవీనాథ్, ఎర్నాకుళం జిల్లా వట్టటుపరకు చెందిన జోసెఫ్ చెడు అలవాట్లకు బానిసలై, తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలనుకున్నారు. ఈ క్రమంలో ఒడిశాలోని బరంపురానికి చెందిన రాహుల్ నుంచి గంజాయి కొనుగోలు చేశారు. ఈ గంజాయిని బ్రహ్మపుర్ నుంచి విశాఖ వెళ్లే పాసింజర్ రైలులో తరలించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా పెట్టిన పోలీసులు.. చీపురుపల్లి స్టేషన్‌లో అదే రైలు ఎక్కారు. అనుమానాస్పదంగా కనిపించిన బ్యాగులు తనిఖీ చేయగా 14 గంజాయి బయటపడింది. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరూ సైబర్ ఫోరెన్సిక్, కంప్యూటర్ సైన్సు ఫైనలియర్ విద్యార్థులని పోలీసులు తెలిపారు. కాగా.. రైల్లో చీపురుపల్లి పోలీసులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ రుద్ర గంజాయి తరలిస్తున్న వ్యక్తులను గుర్తించింది. పోలీసులు అప్రమత్తమై నిందితులను అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

# గ్రామీణ అన్న క్యాంటీన్లు




**క్రైం కౌంటర్ న్యూస్ మే 22:** రాష్ట్రంలోని గ్రామీణ అన్న క్యాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణ, ఆహార నాణ్యత నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రామాణిక విధానాలు(ఎస్ఓపీ) ఆమోదించింది. ఈమేరకు మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామీణ అన్న క్యాంటీన్ల నిర్వహణలో ఎంపీడీఓలు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఓపీ ప్రకారం క్యాంటీన్లలో వంట శాలలు ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ఆహారం పరిశుభ్రంగా వండటంతోపాటు రెండు గంటల్లోపు క్యాంటీన్లకు తరలించి వేడిగా వడ్డించాలి. టోకెన్ల జారీ, లబ్ధిదారుల వివరాల నమోదు, భోజన నాణ్యత తనిఖీ వంటి అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. ఒక్కో క్యాంటీన్‌లో సెషన్‌కు కనీసం 350 మందికి భోజనం అందించే సామర్థ్యం ఉండాలి. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో సామర్థ్యాన్ని పెంచడం లేదా తగ్గిస్తారు. ప్రస్తుతం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం మాత్రమే అందిస్తున్నారు. భవిష్యత్తులో రాత్రి భోజనం అందించే అంశాన్ని పరిశీలిస్తారు. క్యాంటీన్లలో సీసీ కెమెరాలు, వెబ్‌క్యామ్‌లు, ఉష్ణోగ్రత సెన్సర్లు, ఐఓటీ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది హాజరు, ఆహార నాణ్యతపై ఎంపీడీఓలు తరచూ తనిఖీలు నిర్వహించాలి. గ్రామ సచివాలయాల ద్వారా అన్న క్యాంటీన్లపై విస్తృత ప్రచారం చేయాలని ప్రభుత్వం సూచించింది. నీరు, విద్యుత్, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి సౌకర్యాలను పంచాయతీ, మండల నిధులతో కల్పించాలని ఆదేశించింది. కాగా, గ్రామీణ అన్న క్యాంటీన్లకు తాత్కాలిక సలహా కమిటీలను ఏర్పాటు చేస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మరో ఉత్తర్వు ఇచ్చింది. పంచాయతీ కార్యదర్శి చైర్మన్‌గా, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసు సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాలిచ్చారు.

## నెల్లూరులో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఆధ్వర్యంలో సీఅండ్ఐ కనెక్ట్ సదస్సు

అధునాతన టెక్నాలజీతో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి భరోసా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. భారత థర్మల్ విద్యుత్‌రంగ భవిష్యత్‌పై ప్రఖ్యాత విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా గురువారం నెల్లూరులో సీఅండ్ఐ కనెక్ట్ 2026 పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహించింది. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కంట్రోల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, ఆటోమేషన్‌పై దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఈ సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి 30కిపైగా విద్యుత్ సంస్థలు, 150 మందికిపైగా సరఫరాదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. థర్మల్ విద్యుత్ రంగంలో అధునాతన సాంకేతికత, ఆటోమేషన్, సైబర్ భద్రతలపై చర్చించారు. ఏపీపీడీఎసీఎల్ డైరెక్టర్ (థర్మల్ అండ్ ప్రాజెక్టు) కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, థర్మల్ ప్లాంట్లు అధిక నిర్వహణ, సైబర్ సెక్యూరిటీ సవాళ్లు ఎదుర్కొంటున్న ఈ సమయంలో నిపుణులు నేరుగా చర్చించే ఇలాంటి వేదికలు అవసరమని అన్నారు. అనంతరం ఎస్ఈఐఎల్ సీఈవో శ్రీజనమేజయ మహాపాత్ర మాట్లాడారు.

## సినిమా



### రాయడానికే 50 రోజులు పట్టింది.. అసలు విషయం చెప్పిన అనంత శ్రీరామ్..

పాన్ ఇండియా లెవల్లో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ఉప్పెన బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత బుచ్చిబాబు దర్శకత్వంలో రాబోతున్న సెకండ్ మూవీ కావడంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదివరకు విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. మరోవైపు పెద్ది మూవీ సాంగ్స్ యూట్యూబ్ లో దూసుకుపోతున్నాయి. జూన్ 4న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి స్పెషల్ సాంగ్ ప్రోమో రిలీజ్ చేసింది చిత్రయూనిట్. హల్లల్లో హల్లల్లో అంటూ సాగే ఈ పాట ప్రోమో చూస్తుంటే మెగా ఫ్యాన్స్‌ను ఊపేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఇందులో రామ్ చరణ్ సరసన శృతిహాసన్, జాన్వీ కపూర్ అదిరిపోయే స్టెప్పులు చూస్తుంటే ఈ పాట వేరేలెవల్ ఉండనున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే ఈ పాటకు సాహిత్యం అందించిన గేయ రచయిత అనంత శ్రీరామ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "తెలుగులో నేను ఏఆర్ రెహమాన్ కు దాదాపు 30 పాటలు రాశాను. ప్రతి పాట కొత్తగానే అందించాను. ప్రయోగాలకు ఆయన ఎప్పుడూ పెద్దపీట వేస్తారు. పెద్దిలో స్పెషల్ సాంగ్ అదిరిపోతుంది. ఆ పాట రాయడానికి నాకు దాదాపు 50 రోజుల సమయం పట్టింది. రెహమాన్ బాణీల్లో ఇప్పటివరకు వచ్చినదాని కంటే కొత్త తరహా ప్రయోగం చేశారు. స్పెషల్ సాంగ్ కు ఇలాంటి బాణీలు ఇవ్వొచ్చా.. ? అని మేము ఆశ్చర్యపోయాం. ఆ ట్యూన్ వింటూనే 5 రోజులు గడిపేశాం. తర్వాత లిరిక్స్ కూడా ఇద్దరు మాట్లాడుకుంటున్నట్లుగా రాశాను. ఇక పెద్దిలో రైరా రారా పాట విని చిరంజీవి ఫోన్ చేశారు. నా జీవితాన్ని నేను చూసుకున్నట్లు ఉంది.. ఫిలాసఫీని ఇప్పటి కాలానికి తగినట్లుగా అందించావు అని చిరంజీవి చెప్పడం జీవితంలో మర్చిపోలేను " అంటూ చెప్పుకొచ్చారు అనంత శ్రీరామ్.పెద్ది నుంచి ఫుల్ స్పెషల్ సాంగ్ ను మే 23న అంటే శనివారం విడుదల చేయనున్నారు. భోపాల్ లో జరిగే గ్రాండ్ ఈవెంట్ లో ఈ పాటను రిలీజ్ చేస్తారు. ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్ ఏర్పాటు చేసి అందులో ఈ పాటను పూర్తిగా రిలీజ్ చేస్తారు. ప్రస్తుతం పెద్ది స్పెషల్ సాంగ్ ప్రోమో మాత్రం యూట్యూబ్ లో దూసుకుపోతుంది.



# నేరేడు పండ్లు తింటున్నారా..?

వేసవి కాలం ప్రారంభం కాగానే మార్కెట్లో మామిడి పండ్లతో పాటు చిన్న, ముదురు ఊదా రంగులో మెరిసిపోయే నేరేడు పండ్లు కనిపించడం మొదలవుతాయి. తీపి, పులుపు కలగలిసిన వినూత్న రుచితో ఉండే ఈ పండ్లను చాలా మంది కేవలం కాలక్షేపం కోసమో లేదా నాలుక రుచి కోసమో తింటుంటారు. కానీ ఆయుర్వేదంలో నేరేడు పండును ఒక గొప్ప సర్వరోగ నివారిణిగా, ఔషధంగా పరిగణిస్తారని మీకు తెలుసా? మండే ఎండలు, వడదెబ్బల నడుమ.. ఈ చిన్న పండు ఏసీలా శరీరాన్ని లోపలి నుండి చల్లబరచడమే కాకుండా తీవ్రమైన వ్యాధుల నుండి ఇనుప గోడలా కాపాడుతుంది. వేసవిలో నేరేడు పండు తినడం వల్ల శరీరంలో జరిగే ఆ అద్భుతమైన మార్పులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం:మధుమేహ రోగులకు సహజ అమృతం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో నేరేడు పండు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో జాంబోలిన్ అనే ప్రత్యేక మూలకం ఉంటుంది. ఇది మనం తినే ఆహారంలోని పిండిపదార్థం అంత త్వరగా చక్కెరగా మారకుండా నిరోధిస్తుంది. ఈ పండు మాత్రమే కాదు.. నేరేడు గింజల పొడి కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి మార్కెట్లో విపరీతంగా అమ్ముడవుతోంది.


కడుపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

వేసవి కాలంలో మన జీర్ణశక్తి చాలా బలహీనపడుతుంది. దీనివల్ల గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు రావడం సర్వసాధారణం. నేరేడు పండులో ఫైబర్, రాగి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్టం చేసి, కడుపు నొప్పి, విరేచనాల సమస్య నుండి తక్షణ ఉపశమనాన్ని ఇస్తాయి.ఎండలోనూ ముఖానికి సహజమైన కాంతి

నేరేడు పండులో విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి వేసవిలో సూర్యుని నుండి వెలువడే హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండు సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు, మరకలు మాయమై చర్మం కాంతివంతంగా మారుతుంది.

గుండెపోటు, రక్తపోటు ప్రమాదాలకు బ్రేక్

ఈ చిన్న పండులో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది హై బీపీని అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. నేరేడు పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తద్వారా గుండెపోటు,



పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

నీరసం మాయం.. రక్తం పెంపు

ఎండల తీవ్రత కారణంగా వేసవిలో మనం చాలా త్వరగా అలసిపోతుంటాం, నీరసం ఆవహిస్తుంది. నేరేడు పండులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలనువేగంగా పెంచుతుంది. ఇది రక్తహీనతసమస్యను దూరం చేస్తుంది. దీనితో పాటు ఇందులోని విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూస్తుంది.

ప్రకృతి వేసవి తాపం నుండి మనల్ని రక్షించడానికి ఇచ్చిన అద్భుతమైన కానుక నేరేడు పండు. కేవలం రుచి కోసమే కాకుండా పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల కోసం ఈ సమ్మర్‌లో నేరేడు పండ్లను మీ డైట్‌లో భాగం చేసుకోవడం మర్చిపోవద్దు.

# ఇవి ఎండాకాలంలో దేవుడిచ్చిన వరం..



వేసవి కాలం ప్రారంభం కాగానే అందరికీ గుర్తుకు వచ్చేది తాటి ముంజలు. ప్రకృతి ప్రసాదించిన ఈ పండు వేసవి తాపాన్ని తీర్చడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని వైద్యులు చెబుతారు. నిజానికి, తాటి ముంజలను వైద్యులు దేవుడిచ్చిన వరంగా అభివర్ణిస్తారు.పోషక విలువలు, శారీరక ఉపశమనం: తాటి ముంజల్లో బీ విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తాటి ముంజలు అధిక నీటి కంటెంట్‌ను కలిగి ఉండటం వల్ల, శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడతాయి. శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, వేసవి తాపం నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

ఔషధ గుణాలు, చర్మ సంరక్షణ:

తాటి ముంజల గుజ్జుకు ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. కాలిన గాయాలకు, మచ్చలకు పాలపొడితో కలిపి పూతగా వాడటం వల్ల అవి తగ్గుతాయి. అలాగే, ఇది మొహానికి సహజమైన కాంతిని అందించడానికి కూడా తోడ్పడుతుంది.క్యాన్సర్ నివారణ, జీర్ణవ్యవస్థ ఆరోగ్యం:

తాటి ముంజల్లో ఫైటోకెమికల్స్, ఆంథోసిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రొమ్ము క్యాన్సర్లతో పాటు ఇతర కణితులు రాకుండా నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణకోశ సమస్యలతో బాధపడేవారికి కూడా తాటి ముంజలు ఉపశమనం కలిగిస్తాయి. ఇన్‌డైజేషన్ వంటి సమస్యలను తగ్గించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాలు:

లేత తాటి ముంజలు వికారం తగ్గించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా, గర్భిణులలో గర్భధారణ ప్రారంభ దశలో వచ్చే వాంతులు, వికారాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. చికెన్‌పాక్స్ వచ్చినప్పుడు లేదా వేసవిలో వచ్చే చెమటకాయలు (ప్రిక్లీ హీట్) వంటి చర్మ సమస్యలకు కూడా తాటి ముంజలు సాంప్రదాయకంగా వాడబడుతున్నాయి. ఇవి చర్మాన్ని చల్లగా ఉంచి ఉపశమనాన్ని అందిస్తాయి.

బరువు తగ్గడంలో పాత్ర:

బరువు తగ్గాలనుకునే వారికి తాటి ముంజలు ఒక అద్భుతమైన ఆహారం. వీటిలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల, తక్కువ కేలరీలతో కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇది ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేసి, అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

సాంస్కృతిక, ఆర్థిక ప్రాముఖ్యత:

తాటి ముంజలు గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో ముఖ్యమైన ఆహార వనరు. పొలాల గట్లపై ఉండే తాటి చెట్ల నుంచి వీటిని సేకరించి అక్కడికక్కడే ఆరగించడం ప్రజల సంప్రదాయం. నగరాలు, పట్టణాల్లో కూడా వీటి వ్యాపారం విస్తృతంగా సాగుతోంది. పెద్దలకు తాటి ముంజలు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తాయి. ఒకప్పుడు ఇవి ఆకలిని తీర్చడానికి, జీవనోపాధిని కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడేవి. రెండు నెలల తర్వాత ఇవే పండ్లుగా మారి, తాటికాయలుగా, టెంకలుగా మారి, రకరకాలుగా ఉపయోగపడేవి. డాక్టర్లు కూడా వేసవి వడగాడ్పుల నుంచి రక్షణ పొందడానికి తాటి ముంజలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. చిన్నలకు, పెద్దలకు అన్ని విధాలుగా ఆరోగ్యకరమైన, చలవ చేసే ఆహారం తాటి ముంజలు.

# ఉప్పల్ అడ్డాలో కింగ్ కోహ్లీ పరుగుల వేట..

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ రసవత్తర పోరులో అందరి కళ్ళు ఆర్సీబీ రన్ మెషిన్ విరాట్ కోహ్లీపైనే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం 58 పరుగులు సాధిస్తే, క్రికెట్ చరిత్రలో మరెవరికీ సాధ్యం కాని ఓ అద్భుత రికార్డును తన ఖాతాలో వేసుకోనున్నాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో రన్ మెషిన్ సరికొత్త చరిత్ర..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో విరాట్ కోహ్లీ రికార్డుల గురించి ఎంత చెప్పినా తక్కువే. పరుగుల వరద పారించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న కింగ్ కోహ్లీ, ఇప్పుడు మరో సంచలన మైలురాయికి చేరువయ్యాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ మరో 58 పరుగులు చేస్తే.. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా నాలుగు సీజన్లలో 600కు పైగా పరుగులు చేసిన మొట్టమొదటి బ్యాటర్‌గా విశ్వరూపం ప్రదర్శించనున్నాడు. గత మూడు సీజన్లలో (2023, 2024, 2025) అద్భుత ఫామ్‌తో వరుసగా 600 ప్లస్ పరుగులు బాదిన కోహ్లీ, ఈ ఏడాది కూడా అదే జోరును కొనసాగిస్తూ ఈ అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు.

దిగ్గజాల రికార్డులను బద్దలు కొట్టే తరుణం..

ఐపీఎల్‌లో వరుస సీజన్లలో పరుగుల వేట సాగించిన వీరులు కొందరే ఉన్నారు. గతంలో క్రిస్ గేల్ (2011, 2012, 2013), డేవిడ్ వార్నర్ (2016, 2017, 2019), కేఎల్ రాహుల్ (2020, 2021, 2022) లాంటి దిగ్గజాలు వరుసగా



మూడు సీజన్లలో 600 పైగా పరుగులు సాధించి రికార్డు సృష్టించారు. అయితే, వీరెవ్వరికీ కూడా వరుసగా నాలుగో సీజన్లో ఆ మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోవడం సాధ్యపడలేదు. ఇప్పుడు విరాట్ కోహ్లీ ఆ ముగ్గురు ఆటగాళ్ల రికార్డులను అధిగమించి, 'నాలుగు వరుస సీజన్ల' సరికొత్త సామ్రాజ్యాన్ని స్థాపించేందుకు సిద్ధమయ్యాడు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.